ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం 26 | నవంబరు, 2025 | పేజీలు :08

## మానుకోటలోనే రైల్వే మెగా మెయింటెనెన్స్‌డిపో




# మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



### పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి

**ప్రజాపక్షం/తొర్రూరు :** మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మండలంలోని అమ్మాపురం పెద్ద చెరువులో మత్స్యశాఖ 100రాయితీతో ఉచిత చేప పిల్లలను మంగళవారం టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి, మత్స్యశాఖ అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్స్యకారులకు ప్రజా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందన్నారు. గంగపుత్రుల ఆర్థికాభివృద్ధియే ధ్యేయంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేప పిల్లలను పంపిణీ చేసినట్లు తెలిపారు. అన్ని కుల వృత్తుల అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల్లోని చెరువుల్లో చేప పిల్లలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. చేపల ఉత్పత్తి గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ముదిరాజులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ముదిరాజుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేశ్ మాట్లాడుతూ జిల్లాలో 350చెరువులు, 72 సొసైటీలు, 4099 మంది స భ్యులు ఉన్నారని తెలిపారు. ఇటీవల కు రిసిన వర్షాలకు చెరువులు, కుంటలు మత్తడి, తెగిపోవడంతో మత్స్యకార్మికులకు నష్టం జరిగిందని ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలన్నారు. అమ్మాపురం చెరువు కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని నిధులు కెటాయి ంచి కట్ట నిర్మించాలని కోరారు. ని రుపేద మత్స్యకారులకు 15డబు ల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని, ముదిరాజుల కోసం గుడి నిర్మాణానికి నిధులు కెటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి జనగాం శివప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి ముత్తినేని సోమేశ్వర్‌రావు, ఎంపీడీఓ కూస వెంకటేశ్వర్లు, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, కంచర్ల వెంకటాచారి, బ్లాక్ కాంగ్రెస్ అ ధ్యక్షుడు హామ్యానాయక్, మండల వ ర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖ ర్, కాంగ్రెస్ నాయకులు మ హబూబ్ రెడ్డి, ముద్దం వి క్ర ంరె డ్డి, జూలూరు జగన్, అ రవి ంద్, ముదిరాజ్ జిల్లా డైరెక్టర్లుధనుంజయ్, నాగ రాజు, నాయకు లు ఉపేందర్, రమే శ్ ,బ్రహ్మయ్య, బి క్షం, పాల్గొ న్నారు.

# పేదలకు సేవ చేయడమే మన లక్ష్యం

### వరంగల్ ఎంపి కడియం కావ్య



**ప్రజాపక్షం/జనగామ:** మనందరి కర్తవ్యం పేద ప్రజలకు సేవ చేయడమేనని వరంగల్ ఎంపీ, దిశ కమిటి చైర్మన్ డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఎంపీ అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన దిశ సమావేశంలో స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్‌లు పింకేష్‌కుమార్, బెన్ షా లోమ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్ హాజరవడం జరిగింది. అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, విద్య, వైద్యం, తదితర శాఖల ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల పురోగతిని క్షుణ్ణంగా సమీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ కంఎంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు.జిల్లా యంత్రాంగం కృషితో నేడు అన్ని అంశాలలో కేంద్ర, రాష్ట్రస్థాయిలో దూసుకుపోతుందన్నారు. నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి గడపకు అందేలా అన్ని శాఖల అధికారులు నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీవో వసంత, దిశ కమిటి సభ్యులు మాధవి, అధికారులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యరంగంపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

## 100 పడకల ఆస్పత్రికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు, కలెక్టర్ సత్య శారద దేవి

**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** విద్య, వైద్యరంగంపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని,గత ప్రభుత్వ హయాంలో వర్ధన్నపేట అభివృద్ధికి నోచుకోలేదని, తమ ప్రభుత్వం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న దని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు మండలాల ప్రజల దీర్ఘకాలిక అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని, ఉప్పరపల్లి క్రాస్ రోడ్ వద్ద 100 పడకల ఆధునిక ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి నేడు సుమారు రూ. 28 కోట్ల నిధులతో నిర్మించబడనున్న ఈ ఆసుపత్రికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి, టీజీ క్యాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావుతో కలిసి భూమి పూజ, శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో వర్ధన్నపేట అభివృద్ధికి నోచుకోలేదని, గత ప్రభుత్వంలో శిలాఫలకాలు వేశారే తప్ప అభివృద్ధి పనులు చేపట్టలేదని, ప్రజా ప్రభుత్వంలో చిత్తశుద్ధితో వర్ధన్నపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. విద్య, వైద్యరంగంపై ప్రజా ప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ పెట్టిందని, వంద పడకల ఆసుపత్రి ఈ ప్రాంత ప్రజల కళ అని, అన్ని మండలాల ప్రజలకు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో ఉప్పరపల్లి వద్ద వంద పడకల ఆసుపత్రి పనులను చేపడుతున్నామని, వీలైనంత త్వరగా ఆసుపత్రి పనులను పూర్తి చేస్తామని చెప్పారు. ఈ ప్రాంతంలోని డయాలసిస్ పేషెంట్లు వైద్యం కోసం ఎంజీఎం వెళ్లాల్సి వస్తుందని, వర్ధన్నపేట నియోజకవర్గానికి డయాలసిస్ సెంటర్ మంజూరు అయిందని, డయాలసిస్ సెంటర్ మంజూరుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి దామోదర రాజనర్సింహలకు ప్రత్యేకత కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. త్వరలోనే మున్సిఫ్ కోర్టు ప్రారంభమవుతుందని, కోర్టు ఏర్పాటు అయితే ఈ ప్రాంత ప్రజలకు హనుమకొండకు వెళ్లాల్సిన అవసరం ఉండదని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో విద్య, వైద్యం, క్రీడారంగ బలోపేతంపై ప్రత్యేక ఫోకస్ పెట్టామని, త్వరలోనే నియోజకవర్గానికి స్టేడియం మంజూరు అవుతుందన్నారు. ఇటీవలే వరంగల్ జిల్లా కలెక్టర్ జల సంరక్షణలో అవార్డును అందుకున్నారని, కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. మహిళా కలెక్టర్ అయిన అనునిత్యం ప్రజల్లో ఉంటూ మెరుగ్గా పనిచేస్తున్నారని, వరంగల్ ను అభివృద్ధి పథంలో తీసుకెళ్లడమే లక్ష్యంగా కలెక్టర్ పనిచేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ 100 పడకల ఆసుపత్రి నిర్మాణాన్ని ప్రభుత్వం ఆమోదించింది. ప్రజలు సమీప ప్రాంతాల్లోనే నాణ్యమైన ఆరోగ్య సేవలను పొందేలా ఆధునిక పరికరాలు, ప్రత్యేక వైద్య విభాగాలు, సిబ్బంది నియామకాలు అన్నింటినీ ప్రాధాన్యతతో అమలు చేస్తామన్నారు. ఈ ఆసుపత్రి ద్వారా అత్యవసర సేవలు, ప్రసూతి సేవలు, శస్త్రచికిత్సలు, పిల్లల వైద్య సేవలు వంటి సౌకర్యాలు ప్రజలకు అందుబాటులోకి రానున్నాయన్నారు. అంబులెన్స్ సేవలతో పాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు త్వరితగతిన చికిత్స అందేలా అన్ని ఏర్పాట్లు చేస్తామని అన్నారు. వర్ధన్నపేట, పర్వతగిరి, ఐనవోలు మండలాలకు ఈ ఆస్పత్రి ఎంతో మేలు చేస్తుందవి,ప్రాంతం అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకం అని, ప్రజల విశ్వాసానికి తగిన విధంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను కూడా ముందుకు తీసుకెళ్తాం" అని అన్నారు.ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గం వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతమని, మామునూరు ఎయిర్ పోర్ట్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో మరింత అభివృద్ధి జరుగుతుందని అన్నారు. వంద పడకల ఆసుపత్రి ఏర్పాటుతో ఎంజీఎం ఆస్పత్రిపై భారం తగ్గుతుందని, 12 సంవత్సరాలు ఆస్పత్రి నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని, ప్రస్తుతం 300, 400 ఓపి పేషెంట్లు వస్తున్నారని, భవిష్యత్తులో ఓపీ పేషెంట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉందని, మెడికల్ హబ్ గా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా జిల్లా వైద్యాధికారి సాంబ శివరావు, ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటింటికి సీనియర్ సిటిజన్ల సేవ



ప్రజా పక్షం/రాయపర్తి: మండల కేంద్రంలోని మండల పెన్షన్దారుల సంఘం, సీనియర్ సిటీ జన్ కమిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇంటిం టికి జీవన్ ప్రమాన యాప్ ద్వారా లైవ్ సర్టిఫికె ట్లను ఆన్‌లైన్‌లో నమోదుచేసినట్లు అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ ఉస్మాన్ ఖాన్, రావుల భా స్కర్ రావుల తెలిపారు. సర్టిఫికెట్ ఇవ్వడంలో జాప్యం జరిగేది. పెన్షన్‌లో ఇబ్బందులు వచ్చేవి దీని నివారించడానికి గాను సంఘం ఆధ్వ ర్యంలో ప్రత్యేక యాప్ ద్వారా వివరాలు సేక రించి ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుం దన్నారు. ఈ సందర్భంగా కొండపల్లి సుగు ణమ్మ, మల్లెల శోభారాణి, మరుపోదు సోమ లక్ష్మి, ప్రేమలీల, ఆకుల నరేందర్‌రావు ఇళ్ల వద్దకే వెళ్లి సేవలందిచామన్నారు. ఈ కార్యక్ర మంలో పింఛన్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు, సీనియర్ జన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గోశాలకు పశుగ్రాసం దాతల ద్వారా అందజేత

ప్రజాపక్షం/ఖిలా వరంగల్: భద్రకాళి దేవస్థాన గోశాలకు సంవత్సరానికి సరిపడా పశుగ్రా సాన్ని దాతల దగ్గర సేకరించి దేవాలయ ఈవో రామల సునీత ఆధ్వర్యంలో దేవాలయ గోశా లకు భద్రకాళి ట్రస్టు బోర్డు డైరెక్టర్లు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, జారటి వెంకటేశ్వర్లు, తోనుపునూ రి వీరన్న, ఓరుగంటి పూర్ణచందర్, మొత్కూరి మయూరి రాము, తోగుర్ క్రాంతి, అనంతుల శ్రీనివాస్, పాలడుగుల అంజనేయులు అంద రూ కలిసి గోశాలకు అందించారు. దాతల సహ కారంతో గోశాలకు పశుగ్రాసం సేకరించినటు వంటి ట్రస్టు బోర్డు సభ్యులకు ఈవో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ములుగు ఎస్ఈని కలిసిన ఎస్సీ, ఎస్టీ సంఘ నాయకులు

ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : హన్మకొండ : ఎన్పీ డీసీఎల్ వరంగల్ సర్కిల్లో టెక్నికల్ డీఈగా పని చేసిన ఆనందం ములుగు జిల్లా ఎస్ఈగా పదో న్నతి పొంది బాధ్యతలు స్వీకరించారు.వరంగల్ విద్యుత్ భవన్‌లో ములుగు ఎస్సీ ఆనందంను తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్(202/2010) స్టేట్ జన రల్ సెక్రెటరీ బి. దానయ్య(డీఈ), ఎన్పీడీసీఎల్ అసోసియేషన్ రౌతు రమేష్ కుమార్, హన్మ కొండ టౌన్ డివిజన్ ప్రెసిడెంట్ జడల రవి, మహేష్, పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించాలి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



ప్రజా పక్షం/రాయపర్తి: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం రాయపర్తిలోని బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని మాట్లాడుతూ.. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. బీఆర్ఎస్ కోసం కష్టపడి పనిచేసే ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపా డుకుంటానన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతీ కార్యకర్త కలిసికట్టుగా పనిచేయాలన్నారు. బీఆర్ ఎస్ నాయకులు ఇంటింటికి తిరిగి అసమర్ధ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన బోగస్ హామీలను ప్రజలందరికి వివ రించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయ కుడు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహనా యక్, మండల ఇన్‌ఛార్జి మంగళపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, పాక్స్ చైర్మన్లు కుందూరు రామచంద్రా రెడ్డి, ఐక్కుల వెంకట్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్‌నాయక్, మండల మహిళా అధ్యక్షు రాలు గజలపాటి నర్సదా, మండల అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, మండల నాయకులు లేతాకుల రంగారెడ్డి, గారె నర్సయ్య, బందెల బాలరాజు, వివిధ గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, మాజీ సర్పంచులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇస్తామన్న నష్ట పరిహారం ఇప్పటివరకు ఇవ్వలేదు

ప్రజాపక్షం/ నర్సంపేట : తూఫాన్ వల్ల నష్ట పోయిన పత్తి, మొక్కజొన్న, వరి, ఇతర పంటలకు అన్నింటికి ఎక రాకు రూ. 25 వేలు నష్ట పరిహారం అందించాలని, బాకి ఉన్న బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలి బిఆర్ఎస్ మండల ఇన్‌చార్జ్ నామల సత్య నారాయణ అన్నారు. బిఆర్ఎస్ మండలపార్టీ ఆధ్వర్యంలో నర్సంపేట మండ లంలోని మోత తూఫాన్ వల్ల నష్ట పోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోథా తూఫాన్ వల్ల మండలం లోని అన్ని గ్రామాల్లో వరి, మొక్క జొన్న, పత్తి తదితర పంటలు విపరీతంగా నష్ట పోయాయని, అన్నీ పంటలను ప్రభుత్వం వెంటనే సర్వే నిర్వహించి ఎకరాకు రూ. 25 వేలు నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ.10వేలు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఒక్క రైతుకు కూడ నష్ట పరిహారం ఇవ్వలేదని అన్నారు. వెంటనే అధికారులు తూఫాన్ వల్ల నష్ట పోయిన అన్నీ పంటలను పరిశీలించి నష్ట పరి హారం అందించాలని డిమాండ్ చేశారు. గతంలో తూ ఫాన్ వస్తే ఉగాది పండుగ రోజు తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కెసిఆర్ పర్యటించి వెంటనే నష్ట పరిహారం రైతు లకు అందించారన్నారు. రైతులకు ప్రభుత్వం బోనస్ ఇస్తామని చెప్పి బోగస్ చేసిందని, రైతులకు బాకీ ఉన్న బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జిలు ఈర్ల నర్సింహారాములు, మోతె జైపాల్ రెడ్డి, మోటూరి రవి, కొడారి రవి, బండారి రమేష్, మాజీ సర్పంచ్ గొడి శాల రాంబాబు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు అల్లి రవి, లక్నెపల్లి గ్రామ పార్టి అధ్యక్షుడు పత్కాల కొమ్మాలు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పత్రి కుమారస్వామి, మండల యూత్ సహాయ కార్యదర్శి బుస శ్రీశైలం, నాగుర్లపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు సోమర్తి రాజు, రాజు లపాటి ఐలయ్య రైతులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో ఆటల పోటీలు

## ఉల్లాసంగా, ఉత్సాహంగా సాగేందుకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాపక్షం/సంగెం : అంతర్జాతీయ దివ్యాంగుల దినో త్సవం (డిసెంబర్ 3) సందర్భంగా వరంగల్ జిల్లాలోని దివ్యాంగుల ప్రతిభను ప్రోత్సహించేందుకు (నవంబర్ 29, 2025) జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రతిష్టాత్మ కంగా నిర్వహించనున్నారు. క్రీడల ద్వారా దివ్యాం గుల్లో ఆత్మవిశ్వాసం, ఉల్లాసం పెంపొందించడమే లక్ష్యంగా జిల్లా సంక్షేమ శాఖ ఈ ఏర్పాట్లు చేసింది. క్రీడా పోటీలు ఓసిటీ ఇండోర్ స్టేడియంలో ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతాయి. జిల్లా నలుమూలల నుంచి దివ్యాంగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవ కాశం ఉందని నిర్వాహకులు తెలిపారు. పాల్గొనేవారి వయస్సును అనుసరించి జూనియర్స్ (18 సంవత్సరా లలోపు బాల బాలికలు) మరియు సీనియర్స్ (1854 సంవత్సరాల పురుషులు, మహిళలు) గా వేరు చేశారు. దృష్టి లోపం 200 మీటర్ల పరుగు, షాట్‌పుట్ వినికిడి లోపం 100 మీటర్ల పరుగు, షాట్‌పుట్, జావెలిన్ త్రో లోకోమోటర్ వైకల్యం షాట్‌పుట్, జావెలిన్ త్రో, క్యారమ్స్ మేధో వైకల్యం రన్నింగ్, షాట్‌పుట్ తప్పనిస రిగా కావాల్సినవి: పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తప్ప నిసరిగా తమ సదరం కార్డు మరియు ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలి.

సంప్రదించాల్సిన చిరునామా క్రీడల నిర్వ హణ, బహుమతి ప్రదానోత్సవం ఏర్పాట్లను జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి బి. రాజమణి (మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల మరియు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల శాఖ) పర్యవేక్షిస్తున్నారని అధికారులు తెలి పారు. మరింత సమాచారం కోసం జిల్లా సంక్షేమ అధి కారి కార్యాలయాన్ని సంప్రదించవచ్చు.

## రాగంపేట కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా ఎలగందుల రాజు



ప్రజాపక్షం/ఖానాపూర్: నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి సూచనల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్ర జగన్ మోహన్‌రెడ్డి సలహా మేరకు రాగంపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావటి రమేష్ ఆధ్వ ర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో రాగంపేట కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచ్ అభ్యర్థి ఎలగందుల రాజుని ఏకగ్రీవంగా మంగళ వారం ఎన్నుకున్నారు. గ్రామ ఉప సర్పంచ్ మీసం రవీందర్, నాయ కులు వద్దే మల్లయ్య, బొల్లబోయిన రాజు, ఏపూరి సంపత్, మొగిలి, నాగరాజు, బొమ్మెరబోయిన నరసయ్య, బొమ్మెరబోయిన మహేష్, ప్రవీణ్, సీతారాములు, ఎలగందుల దేవేందర్, కుందసపల్లి జాన య్య, వాంకుడోతు వెంకటేష్, భాస్కర్, గొడిశాల మొగిలి, వరంగటి బిక్షపతి, కుమారస్వామి, సాబయ్య, ముస్కు రెడ్డి, పాల్గొన్నారు.

## బిసి జెఏసి ఖానాపురం మండల కమిటీ ఏకగ్రీవం





ప్రజాపక్షం/ఖానాపూర్: ఖానాపురం మండల కేంద్రంలో బిసి జె ఏసి గౌరవ సలహాదారులు వల్లే శ్రీనివాస్, కోరే సుధాకర్, లింగిడి వెంకటేశ్వర్లు, రాధారపు అశోక్‌ల ఆధ్వర్యంలో బిసి జెఏసి ఖానాపు రం మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బిసి జెఏసి ఖానా పురం మండలాధ్యక్షుడుగా బందారపు శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్య దర్శిగా వీరమల్ల రాములు, ఉపాధ్యక్షులుగా నోముల నరేష్, లెంక లపల్లి రవి కుమార్, నాంచారి కుమార్, సహాయ కార్యదర్శులుగా గొడుగు ఐలోని, ముద్దంగుల సంపత్, కొడిమ్యాల యాకస్వామి, కోశాధికరి కోడి అశోక్, కొరె రాము, మల్లం దుర్గయ్య, ములుకుంట్ల యాకన్న, పోతరాజు కుమార్, రాగం సతీష్, బొమ్మెర మునేందర్, రేపాక సురేష్, బొక్కు మురళి, భూషబోయిన రాజు, పులిగిల్ల నాగ రాజు, అనబత్తుల విజయ్, నార్లాపురం పాపయ్య, తాళ్ళపెల్లి కమ లాకర్, ఎల్ది భాస్కర్‌లతో పాటు మరికొంత మందిని ఎన్నుకున్నారు.

## ముంపు బాధితులకు అండగా హరీష్ రెడ్డి



ప్రజాపక్షం/నెక్కొండ: మొంథా తుఫాన్ ప్రభావంతో నెక్కొండ మండలంలో చోటు చేసుకున్న ముంపుతో నష్టపోయిన రెండు కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచింది. నిత్యావసరాలు పూర్తిగా దెబ్బతిన్న ఈ కుటుంబాలకు 36 కిలోల సన్నబియ్యాన్ని మంగళవారం తహసీల్దారు కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి అందజేశారు. ప్రజల కష్టాల్లో వెంటనే స్పందిం చడం, ఫీల్డ్ స్థాయిలో సహాయం అందించడం తమకు శాసనస భ్యుడు దొంతి మాధవరెడ్డి తెలిపారని అందుకే మా బాధ్యతా అని హరీష్ రెడ్డి తెలిపారు. గ్రామాల్లో ఇంకా ఎక్కడైనా ముంపు సమ స్యలు ఉంటే అధికారులు వెంటనే స్పందించాలని ప్రజలు కోరుతు న్నారని ఆయన అన్నారు. తహసీల్దారు వేముల రాజ్ కుమార్, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు కొత్తపల్లి రత్నం, దూదిమెట్ల కొమురయ్య, తెలంగాణ శ్రీనివాస్ నాయక్, పాల్గొన్నారు.

## హైకోర్టు ఆదేశాలతో నెక్కొండ మున్సిపాలిటీపై కొత్త మలుపు

ప్రజాపక్షం/నెక్కొండ: నెక్కొండ మండ లంలోని ఐదు గ్రామాల ఆశావాహుల కు షాక్.. రాజకీయ సమీకరణాలు మా రుమూలం నెక్కొండ మున్సిపాలిటీ ఏ ర్పాటు అంశంపై హైకోర్టు ఇచ్చిన కీలక ఆదేశాలతో స్థానిక రాజకీయాలు ఒక్క సారిగా తారుమారు అయిపోయాయి. ఎన్నికల కమిషన్ స్థానిక సంస్థల ఎన్ని కల నోటిఫికేషన్ విడుదలకు కొన్ని గంటల ముందు వెలువడిన ఈ తీర్పు, ఐదు గ్రామాల్లో నెలకొన్న రాజకీయ వేడికి ఒక్కసారిగా చల్లార్చింది. మున్సి పాలిటీగా ప్రతిపాదించిన ప్రాంతాల్లో ఎన్నికలు నిర్వహిస్తే అనవసర గందర గోళం తలెత్తే అవకాశం ఉందని పేర్కొం టు ఆ ప్రాంతాలను ఈసారి జరిగే స్థానిక ఎన్నికల నుండి మినహాయించా లని కోర్టు స్పష్టం చేసింది. మినహాయిం చబడిన గ్రామాలు అమీన్‌పేట, పత్తిపా క, గుండ్రపల్లి, నెక్కొండ, టికె తండా, ఇందులో మండలాల విస్తరణ సమయ ంలో చెన్నారావుపేట మండలం నుండి నెక్కొండ మండలానికి కేటాయించిన అమీన్ పేట, టికె తండా ఉండడం కొస మేరుపు ఈ ఐదు గ్రామాల్లో చాలా రోజు లుగా రాజకీయంగా చురుగ్గా ఉన్న ఆ శావాహులకు హైకోర్టు తీర్పు భారీ షా క్‌గా మారింది. ఇప్పటికే ప్రచారాన్ని మొదలుపెట్టిన కొందరు ఆశావాహుల కు ఈ తాజా పరిణామం అంతులేని ని రాశను మిగిల్చింది. ఓటరు చేరికలు, వర్గీకరణలు, గుప్త కూటములు అన్ని ఒక్కసారిగా నిలిచిపోయాయని స్థానికు లు వ్యాఖ్యానిస్తున్నారు. మున్సిపాలిటీ ఏర్పాటు అంశంలో సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రక్రియను వేగ వంతం చేయాలని కోర్టు ఆదేశించింది. ఎన్నికల కమిషన్ అధికారిక నోటిఫికే షన్ త్వరలో హైకోర్టు ఉత్తర్వుల నేప థ్యంలో ఎన్నికల కమిషన్ సవరించిన అధికారిక నోటిఫికేషన్‌త్వరలో విడుదల కానుంది. ఐదు గ్రామాల్లో స్థానిక ఎన్ని కలు జరగకపోవడం ఖాయమైంది. నెక్కొండ మున్సిపాలిటీగా ఏర్పాటయితే ఈ ప్రాంత అభివృద్ధి కొంత అభివృద్ధి దిశగా సాగుతుందన్న ఆశ ఉన్నప్పటికి ఈ తీర్పుతో స్థానిక ఆశావాహులకు మాత్రం రాజకీయ షాక్ తప్పలేదు.

## గాయపడిన యువకుడిని హాస్పిటల్ చేర్చిన సిఐ

ప్రజాపక్షం/కాజీపేట : మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రోడ్డు డివైడర్ కు ఢీకొని శశాంక్ యువకుడు తీవ్రంగా గాయపడిట్లుగా పోలీసులకు సమాచారం రావడంతో మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ తక్షణమే స్పందించి తన సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని అపస్మారక స్థితిలో తీవ్రంగా గాయపడి ఉన్న యువకుడిని తక్షణమే 108 వాహనం ద్వారా మెరుగైన చికిత్స కోసం హాస్పిటల్‌కు తరలించారు. పోలీసుల స్పందిక తీరు పట్ల స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## క్రీడలలో గెలుపు ఓటములు సహజం

ప్రజాపక్షం / వేలేరు : క్రీడలలో గెలుపు ఓటములు సహజమేనని ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న అన్నారు.సోమవారం వేలేరు మండలంలోని పిఎంశ్రీగురుకుల పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపల్ రైతు అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ సానిటరి కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు,అనంతరం పాఠశాలలో జరుగుతున్న ఉమ్మడి వరంగల్ జిల్లా పిఎంశ్రీగురుకుల పాఠశాల స్థాయిలో వాలీబాల్,కోకో,క బడ్డి,పోటీలను ప్రారంభించారు ఈసందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములు సహజమేనని ఎవ్వరూ అధైర్యపడకుండా పాఠశాల స్థాయి క్రీడలలో గెలుపొంది జిల్లా,రాష్ట్రస్థాయిలో గెలుపొందిన పాఠశాలకు మంచిగుర్తింపును తేవాలని కోరారు.కార్యక్రమంలో ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న,ఎంపిఒ విజయ,పంచాయితీ కార్యదర్శి రవికుమార్,టెక్నికల్ అసిస్టెంట్ ప్రదీప్,ఫీల్డ్ అసిస్టెంట్ సతీష్,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సి వైద్యసిబ్బంది సమయపాలన పాటించాలి

ప్రజాపక్షం / వేలేరు : వేలేరు మండలకేంద్రంలోని ప్రాథమికఆరోగ్య సిబ్బంది బాధ్యతాయుతంగా సమయపాలన పాటిస్తూ మీడియాలో వార్తలు రాకుండా విధులు సక్రమంగా నిర్వహించాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖఅధికారి డా,అప్పయ్య వైద్యసిబ్బందికి పలుసూచనలు చేశారని సమాచారం.ఈసందర్భంగా ప్రాథమిక ఆరోగ్య వైద్యసిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పిహెచ్‌సికి సంబందించిన డా,మేఘన ప్రస్తుం ప్రసూతి సెలవులలో ఉన్నందున డా,నవీన్‌కుమార్‌కు ఇంచార్జ్‌గా బాధ్యతలు అప్పగించడం జరుగుతోందని పిహెచ్‌సిలో సిబ్బంది కలిసి విధులు నిర్వహించాలని పేషెంట్లకు సకాలంలో సమయపాలన పాటిస్తూ వైద్య సేవలు అందించాలని హెచ్చరించినట్లుసమాచారం.జిల్లావైద్యఅదికారి డా, అప్పయ్య,పిహెచ్‌సి వైద్యఅధికారులు డా,నవీన్‌కుమార్,డా,వైశాలి,డా,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## టిపిసిసి చీఫ్‌ను కలిసిన లకావత్ ధన్వంతి

ప్రజాపక్షం/దేవరుప్పుల: మండలంలోని మాదపురం గ్రామానికి చెందిన మాజీ జెడ్పి చైర్మన్ లకావత్ ధన్వంతిని జనగామ డిసిసి ప్రెసిడెంట్‌గా నియమించినందుకు టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్‌ను ధన్వంతి, టిపిసిసి సభ్యుడు డా. లక్ష్మి నారాయణ నాయక్ దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ చీఫ్ వారికి పార్టీ బలోపేతంపై సూచనలు, స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలు గెలవాలనీ, అందరినీ కలుపుకోవాలని సూచించారు.

# కడియం శ్రీహరి రాజీనామా చేయాల్సిందే

### మాజీ ఉపముఖ్యమంత్రి డాక్టర్ రాజయ్య



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : తన అవసరాలకు అనుగుణంగా పార్టీ ఫిరాయింపులే కడియం శ్రీహరి బ్రాండ్ అని, తక్షణమే కడియం రాజీనామా చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య అన్నారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాజయ్య మాట్లాడుతూ.. కడియం శ్రీహరి ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కుతూ రాజ్యాంగాన్ని, స్పీకర్ ను అవమానించే విధంగా తను రాజీనామా చేయను అంటున్నారు అని, నువ్వు రాజీనామా చేయకున్నా..బహిష్కరణకు సిద్ధంగా ఉండాలని అన్నారు. తనకు తానే నీతిమంతుడు అని చెప్పుకునే కడియం శ్రీహరి దోచుకోవడమే లక్ష్యంగా పెట్టుకొని పని చేస్తున్నారని, గ్రామాల్లో కనీసం తిరిగే పరిస్థితి లేదని అన్నారు.కడియం శ్రీహరి అంత నీతిమంతుడు అయితే రెండు సంవత్సరాలు చేసిన అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలని సవాల్ విసిరారు. మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 26 నుంచి డిసెంబర్ 9 వరకు 11 రోజుల పాటు దీక్ష దివాస్య కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని, దానిలో భాగంగా రేపు హనుమకొండ జిల్లాతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మాజీ ఎమ్మెల్యేలు ఎంపిలు ప్రజాప్రతినిధులు పాల్గొనే దీక్ష దివాస్ సన్నాహక సమావేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్నామని, కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతారని తెలిపారు. బిఆర్ఎస్ కార్యకర్తలు, ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వినయ్ భాస్కర్ కోరారు. రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకన్న మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బిసిలను మోసం చేస్తుందని ఆరోపించారు. రిజర్వేషన్లు 50 శాతం మించకూడదు అనే నిబంధన సుప్రీంకోర్టులో ఉంది అని తెలిసి బిసిలను మోసం చేసేందుకు హంగామా చేస్తున్నారని అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బిసి ప్రధానమంత్రి కేంద్రంలో బిసిసంక్షేమ శాఖ ఏర్పాటు చేయకుండా తెలంగాణలో అధికారంలోకి వస్తే బీసీని ముఖ్యమంత్రి చేస్తామనడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కూడా చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు హరి రమాదేవి, కార్పొరేటర్లు చెన్నం మధు, రంజిత్ రావు, సోదా కిరణ్, జోరిక రమేష్, పులి రజనీకాంత్, మేకల బాబు పాల్గొన్నారు.

## కేయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఆటల పోటీలు ప్రారంభం



ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ : కాకతీయ యూనివర్సిటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో అన్యువల్ స్పోర్ట్స్ డే సందర్భంగా కళాశాల స్పోర్ట్స్ ఇంచార్జ్ తూర్పాటి వెంకటేష్ ఆధ్వర్యంలో ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రొఫెసర్ వై వెంకయ్య పాల్గొని, మాట్లాడుతూ ఈ ఆటల పోటీలు విద్యార్థినులకు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ధైర్యాన్ని ఇస్తాయని,ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా ఆరోగ్యం క్రమశిక్షణ అలవడుస్తారని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే భిక్షాలు మాట్లాడుతూ మా యొక్క కళాశాలలో ప్రతి సంవత్సరం వివిధ ఆటల పోటీలలో యూనివర్సిటీ తరుపున రాష్ట్రీయ జాతీయ పోటీలలో విద్యార్థినులు పాల్గొంటున్నారని తెలిపారు. కళాశాల లో విద్యార్థినులకు త్రో బాల్. బాస్కెట్బాల్, వాలీబాల్, క్రికెట్ ,బ్యాడ్మెంటన్, రన్నింగ్ పోటీలను నిర్వహించనున్నట్లు స్పోర్ట్స్ ఇంచార్జ్ వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అకాడమిక్ కోఆర్డినేటర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ అర్చన, సురేందర్, సాయి తరుణ్, కిరణ్, వైష్ణవి, యశస్విని, వీణ, దీప్తి, రచన, శ్రీజ, పూర్ణ చందర్, కళాశాల నాన్ టీచింగ్ సిబ్బంది యాదగిరి,సుమన్, సాయి చాగంటి శ్రీనివాస్, జ్యోతి, లావణ్య ,చైతన్య, ఫిరోజ్ , తాజ్ బాబా, విద్యార్థినిలు పాల్గొన్నారు. శివ, శ్రీరామ్ , భార్గవి తదితరులు కోచులుగా వ్యవహరించారు.

# వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ మోసం

### బిజెపి రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు అన్నారు. బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు హన్మకొండ బాలసముద్రం ఏకశిలా పార్క్ వద్ద బిజెపికిసాన్ మోర్చా ఆధ్వర్యంలో బిజెపిజిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి అధ్యక్షతన చేపట్టిన రైతు నిరసన దీక్షలో బిజెపిరాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు బసవపురం లక్ష్మి నరసయ్య, మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు, కిసాన్ మోర్చా జాతీయ కార్యదర్శి గోలి మధుసూదన్ రెడ్డితో కలిసి పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రూ.2 లక్షల రుణమాఫీ వెంటనే చెయ్యాలని,ఎకరాకు 15000 రూపాయల చొప్పున రైతు భరోసా డబ్బులు వెంటనే రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు.వరంగల్ రైతు డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని, ప్రధానమంత్రి ఫసల్ భీమా యోజన రాష్ట్రంలో అమలు చేయాలని అన్నారు. రైతులకు క్వింటాల్ కు రూ.500 బోనస్ డబ్బులు వెంటనే చెల్లించాలని, అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు ఎకరాకు 30,000 రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ దీక్ష కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్ మోహన్ రెడ్డి, జాతీయ కౌన్సిల్ మెంబర్ గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ పార్లమెంటు సభ్యులు అజ్మీర సీతారాం నాయక్, మాజీ మేయర్ టి. రాజేశ్వర రావు, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతిరెడ్డి, రాష్ట్ర నాయకులు రావు పద్మారెడ్డి, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, చాడ శ్రీనివాసరెడ్డి, కుసుమ సతీష్, రత్నం సతీష్ షా,వన్నాల వెంకటరమణ, కిసాన్ మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షులు బైరి నాగరాజు, రాష్ట్ర, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, కిసాన్ మోర్చా నాయకులు, రైతు సంఘాలు పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధిలో మహిళలది కీలకపాత్ర: ఎంపి



ప్రజాపక్షం/జనగామ: సమాజ అభివృద్ధిలో మహిళలది కీలకపాత్ర అని ఎంపీ కడియం కావ్య అన్నారు. మంగళవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్డీలేని రుణాల పంపిణి కార్యక్రమంలో భాగంగా స్టేషన్‌ఘనపూర్ ఎస్ కన్వెన్షన్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జ్యోతి ప్రజ్వలన చేసి స్వయం సహాయక సభ్యులకు వడ్డీలేని రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకన్న, డీఆర్డీవో వసంత, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నాలాల్లో పేరుకుపోయిన సిల్ట్‌ను తొలగించాలి: మేయర్

ప్రజాపక్షం/ఖిలా వరంగల్:నాలాల్లో పేరుకుపోయిన సిల్ట్‌ను ఎప్పటికప్పుడు తొలగించాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం హన్మకొండ పరిధి అంబేద్కర్ భవన్, పిస్తా హౌస్ ప్రాంతాలలోని మురుగుకాలువల్లో జెసిబి యంత్రాల ద్వారా కొనసాగుతున్న సిల్ట్ తొలగింపు ప్రక్రియను మేయర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి మాట్లాడుతూ నాలాల్లో పేరుకుపోయిన సిల్ట్‌ను తొలగించాలని ఎక్కడ కూడా డ్రైన్‌లు చెత్త చెదారంతో నిండి పోకుండా చూడాలని, ప్రధానంగా జంక్షన్ ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు సిల్ట్ తొలగింపు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంహెచ్‌ఓపాల్గొన్నారు.

## ఎర్రగట్టుగుట్ట దేవస్థాన స్థలాన్ని పరిశీలించిన తహసీల్దార్

ప్రజాపక్షం/హసన్ పర్తి :మండల పరిధిలోని ఎర్రగట్టు గుట్ట దేవస్థానానికి చెందిన స్థలాన్ని కబ్జాదారులు ఆక్రమించుకోకుండా కాపాడాలని కోరుతూ దేవస్థాన కమిటీ చైర్మన్ ఆరెల్లి వెంకటస్వామి, స్థానిక కాంగ్రెస్ నాయకులు తహసీల్దార్ పూజారి.కిరణ్ కుమార్ కు ఫిర్యాదు చేశారు మంగళవారం తహసీల్దార్ తన సిబ్బందితో కలిసి దేవస్థాన స్థలాన్ని పరిశీలించారు. కబ్జాదారులు సర్వే నంబర్లు మార్చి 137 గా చిత్రీకరించి స్థలాన్ని కబ్జా చేయుటకు ప్రయత్నిస్తున్నారని స్థానిక కాంగ్రెస్ నాయకులు తహసీల్దార్ కు వివరించారు.స్థల పరిశీలన చేసిన తహసీల్దార్,దేవస్థాన భూమి 127 సర్వే నెంబర్ లో ఉందని అన్నారు. రికార్డులను చూసి పూర్తి వివరాలతో కూడిన పత్రాలను అందిస్తానని కాంగ్రెస్ కార్యకర్తలకు హామీఇచ్చారు. అధికారులు మారిన ప్రతిసారి ఎలాంటి వివాదాలు జరగకుండా దేవస్థాన భూమిని పకడ్బందీగా కాపాడుతామని హామీ ఇచ్చారు.తహసీల్దార్ కు వివరాలు ఇచ్చిన వారిలో దేవస్థాన చైర్మన్ ఆరెల్లి. వెంకటస్వామిదేవస్థాన మాజీ చైర్మన్ జన్ను రవీందర్, మాజీ జెడ్పిటిసి విజయమూరి. వెంకటేశ్వర్లు,66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కనుపర్తి కిరణ్, కొడెల మురళి, గొర్రె కిరణ్, సాంబయ్య, హసన్ పర్తి జిపిఓ ఉన్నారు.

## పాలంపేటలో ఇందిరమ్మ చీరల పంపిణీ

ప్రజాపక్షం/వెంకటాపూర్(రామప్ప): వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో మంగళవారం సిసి రమణ ఆధ్వర్యంలో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలకు ఇందిరమ్మ చీరలను అందించారు. ఈ సందర్భంగా సీసీ రమణ మాట్లాడుతూ.. గ్రామ స్థాయిలో మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి లబ్ధిదారుకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలని, స్వయం సహాయక సంఘాల ద్వారా మరింత శక్తివంతంగా నిలవాలనే లక్ష్యంతో ఇలాంటి పంపిణీ కార్యక్రమాలు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్,వివోఏలు కొండ రుద్రమదేవి, శమిన బేగం, గ్రామ పెద్దలు, వకులాభరణం శ్రీనివాస్, కోలకాని నరసయ్య, చల్లగుండ రాజు, మహిళా సంఘాలు, నాయకులు పాల్గొన్నారు.

# వందేమాతరం 150 సంవత్సరాలు

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**మండలం లోని పస్రా గ్రామంలో అధ్యక్షులు మార్క సతీష్ ఆధ్వర్యంలో వందేమాతరం 150వ సంవత్సర ఉత్సవ నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వందేమాతరం గేయ ఉత్సవ కార్యక్రమాల జిల్లా కన్వీనర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి వెంకట్ హాజరై మాట్లాడుతూ 1875లో బంకిం చంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గేయాన్ని రాబోయే భవిష్యత్తు తరాలలో జరుపుకుంటున్న జాతీయ కార్యక్రమం ఈ వార్షికోత్సవాన్ని జరుపుకోవడానికి ఒక సంవత్సరం పాటు దేశవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు వందేమాతరం దేశభక్తి స్ఫూర్తిని స్వాతంత్ర్య పోరాటంలో వలసవాద బ్రిటిష్ వారి నుండి దేశ ప్రజలకు విముక్తి చేసి ప్రాణ త్యాగాలు చేసి అయన స్వాతంత్ర్య పొందాలని పోరాటానికి ఊపిరి ఊదిన గేయమే వందేమాతరం అని చెప్పారు నవంబర్7 2025లో ప్రధానమంత్రి నరేంద్ర మోది ఈ కార్యక్రమాన్ని న్యూఢిల్లీలో ప్రారంభించారు ఈ గేయం కేవలం ఒక పాట మాత్రమే కాదు అది దేశభక్తికి స్వాతంత్ర్య పోరాటంలో సమరయోధుల నినాదానికి ప్రతీక అని ప్రధాని పేర్కొన్నారు వందేమాతరం మొదటిసారిగా 1882లో బంకిం చంద్ర ఛటర్జీ రచించిన నవల ఆనంద మఠంలో ప్రచురించబడింది జాతీయ గేయంగా ఆమోదం1950లో భారత జాతీయ గీతంగా అధికారికంగా స్వీకరించబడింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తక్కళ్ళపల్లి దేవేందర్ రావు జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవిందర్ రెడ్డి మద్దినేని తేజరాజు భర్తపురం నరేష్ తాడ్వాయి మండల అధ్యక్షులు తాళ్ళపల్లి లక్ష్మణ్ సిద్దబోయిన సురేందర్ కర్ర సాంబశివరెడ్డి కొమురపాలెం ధర్మారావు పసుల బాబురావు రుద్రారపు సురేష్ లలిత మేరుగు సత్యనారాయణ అంజిరెడ్డి యార్లగడ్డ నాగేశ్వరరావు ఆకుల రవిందర్ మురళి సోమిరెడ్డి మంజ్యా నాయక్ నిడుమోలు శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం పోటీ

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:**గ్రామ పంచాయతీ ఎన్నికలలో మండలంలోని సర్వాయి, బుట్టాయిగూడెం, కన్నాయిగూడెం గ్రామ పంచాయతీలలో సిపిఎం పార్టీ అభ్యర్థులను పోటీలో నిలుపనున్నట్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి తెలిపారు. కన్నాయిగూడెం సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం కోరం చిరంజీవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా కృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోడు భూములుక హక్కు పత్రాలు సాధించడానికి సిపిఎం పార్టీ అభ్యర్థులను మండలంలో పోటీలో నిలుపుతున్నామని సిపిఎం పార్టీ అభ్యర్థులను ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. పాలకవర్గాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఎం అభ్యర్థులు కృషి చేస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి కృషి చేస్తామని అందుకు అనుగుణంగా పోరాటాల రూపకల్పన చేయడం జరుగుతుందని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి బిరెడ్డి సాంబశివ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ,పార్టీ మండల కార్యదర్శి కావిరి సుధాకర్ పాష, మధు, పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలి

### హనుమకొండ డిఎంహెచ్ఒ డాక్టర్ అప్పయ్య



**ప్రజాపక్షం/వేలేరు :** వైద్యాధికారులు సిబ్బంది నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని హనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య ఆదేశించారు. మంగళవారం ఆయన వేలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా 5159 మంది టీబీ సోకే అవకాశం ఉన్న ఎనిమిది రకముల గ్రూపులకు చెందిన వారిని స్క్రీనింగ్ చేయవలసి ఉండగా కేవలం 2749 మందిని మాత్రమే పరీక్షించారని మిగతా వారందరినీ త్వరలో పూర్తి చేయాలని అవసరమైన వారికి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. గర్భిణీ స్త్రీల నందరిని మొదటి మూడు నెలల్లోనే నమోదు చేయాలని ప్రసవం అయ్యేవరకు అలాగే ప్రసవానంతరఫాలో అప్ సేవలను సరిగా వైద్యుల సూచన లేకుండానే స్వతహాగా అబార్షన్ కు సంబంధించిన మాత్రలు వేసుకుని తమ ప్రాణాలకే ఇబ్బంది అయ్యేలా చేసుకుంటున్నారని ఎవరైనా డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల షాపు యజమానులు విక్రయిస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. లింగ నిర్ధారణకు సంబంధించి అలాగే అబార్షన్లకు సంబంధించి సమాచారం తెలిస్తే 63000 30940 నెంబర్ కు తెలియజేయాలన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది అంగన్వాడీ టీచర్లు మహిళా సమాఖ్యల వారితో సమన్వయంగా పనిచేస్తూ మరింత మెరుగైన సేవలందించాలన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ నవీన్ డాక్టర్ విశాలి, హెచ్ఈఒ వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు,ఏఎన్ఎంలు,ఆశాలు పాల్గొన్నా రు. అందించాలన్నారు. గర్భిణిగా నమోదైనప్పటినుండే వారికి పుట్టబోయే బిడ్డఆడ అయినా మగ బిడ్డ అయినా సమానంగా ఆదరించాలని కౌన్సిలింగ్ చేయాలన్నారు. కొందరు

# ప్రభుత్వ పథకాలు అందరికీ వర్తింప చేస్తాం

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బుడిగే సతీష్



**ప్రజాపక్షం/గూడూరు;** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలందరికి వర్తింప చేసేలా చూస్తామని కార్యకర్తలకు నిరంతరం భరోసాని ఇస్తూ ముందుకు సాగుతామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బుడిగే సతీష్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మడలంలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పస్తం వీరన్న ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఆదేశాల మేరకు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.ఈసందర్భంగా 10 వేల రూపాయాలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్బంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలకు ఆపదలో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అదేవిధంగా ఎమ్మెల్యే మురళినాయక్ పిలుపుమేరకు ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఫలాలను అందరికి వర్తింప చేస్తామని గ్రామ అభివృద్దికి మాత్రమే కాకుండా కార్యకర్తల కుటుంబాలకు నిరంతరం భరోసాగా ఉండాలన్నది ఎమ్మెల్యే మురళినాయక్ ధ్యేయమని అన్నారు. ఈకార్యక్రమంలో బోల్లి సారయ్య భక్తుల రామన్న భూపతి శ్రీను జన్నూరి వెంకన్న కూమారస్వామి కారింగుల శ్రీను నెరెడ్డి కరుణాకర్ శ్రీను దేవేందర్ భిక్షం గుర్రం ప్రభాకర్ శ్రీనువాస్ వీరన్న తదితరులు పాల్గోన్నారు.

# 28న చలో సూర్యాపేట రణభేరి బహిరంగసభ

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:**ఈ నెల 28వ తేదీన కల్లు గీతా కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు సూర్యాపేట రణభేరి బహిరంగసభను జయప్రదం చేయాలని సంఘం కన్నాయిగూడెం మండల గౌరవ అధ్యక్షులు మారగాని రాజు గౌడ్, మండలాధ్యక్షులు పాలకుర్తి శ్రీధర్ గౌడ్, నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు తాడూరి శ్రీధర్‌గౌడ్‌లు పిలుపునిచ్చారు. కన్నాయిగూడెం మండలంలోని గుర్రెవుల సొసైటీ తాటి వనంలో రణభేరి పోస్టర్‌లను సొసైటీ అధ్యక్షులు తండా ప్రభాకర్ గౌడ్ అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన మారగాని రాజు గౌడ్ పాలకుర్తి శ్రీధర్‌గౌడ్‌లు మాట్లాడుతూ ప్రభుత్వం 50 సంవత్సరాలు నిండిన గీత కార్మికులందరికి ఎటువంటి షరతులు లేకుండా వృత్తి ఫించన్ రూ.4వేల ఇవ్వాలని, అలాగే గీత వృత్తి ఫించన్ సైట్‌ను తక్షణమే ఓపెన్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తాటి, ఈత చెట్ల పెంపకానికి 10 ఎకరాల భూమి ప్రభుత్వం కొనుగోలు చేసి ఇవ్వాలని అలాగే పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియాలు, తాడి కార్పొరేషన్ చెక్కులు తక్షణమే విడుదల చేయాలని, ఏజెన్సీ పేరుతో రద్దుచేసిన గీతా సొసైటీలను తక్షణమే పునరుద్ధరణ చేయాలని డిమండ్ చేస్తూ ఈ నెల 28న సూర్యాపేటలో జరుగు రణభేరి బహిరంగ సభకు మండల నుండి అన్ని గ్రామాల నుండి గీతా కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయానలి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు తాటి లచ్చులు గౌడ్, నేషనల్ హుమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు తాడూరి శ్రీధర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి తాటి యాదగిరి గౌడ్, ప్రధాన కార్యదర్శి తాటి రాజశేఖర్ గౌడ్, కోరుకొప్పుల లక్ష్మి నారాయణగౌడ్, పాలకుర్తి మధు గౌడ్, తాటి నరేష్ గౌడ్, తాటి శ్రీకాంత్ గౌడ్, చీకట్ల లక్ష్మణ్ గౌడ్, తాటి నరేష్ గౌడ్, తాటి శ్రీకాంత్ గౌడ్, కార్తీక్, పాల్గొన్నారు.

# అండర్ 14 ఇంట్రా డిస్టిక్ క్రికెట్ పోటీలకు ఎంపిక

**ప్రజాపక్షం/మహబూబాబాద్:**అండర్ 14 ఇంట్రా డిస్టిక్ క్రికెట్ సెలక్షన్స్ నవంబర్ 23 24 న వరంగల్ లోని కరుణాపురంలో జరగగా మానుకోటకు చెందిన 16 మంది క్రీడాకారులు ఇంట్రా డిస్టిక్ పోటీలకు ఎంపిక ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ ఇంట్రా డిస్ట్రిక్ట్ పోటీలకు మానుకోట కు చెందిన 16 మంది ఎంపీకవడం సంతోషకరమని భవిష్యత్తులో రాష్ట్ర జాతీయ స్థాయికి మానుకోట టీం ఎదగాలని ఆకాంక్షించారు ఎంపికైన వారు ఎన్నో ఏళ్లుగా సమ్మర్ క్రికెట్ కోచింగ్ సెంటర్లో శిక్షణ తీసుకొని మంచి మేలుకోవాలి నేర్చుకొని ముందుకు పోతున్నారన్నారు. భవిష్యత్తులో ఇంట్రా డిస్ట్రిక్ట్ పోటీలలో విజేతగా మానుకోట జిల్లా జట్టు ఎదగాలని ఆపై రంజీ ఐపీఎల్ జాతీయస్థాయికి మానుకోట క్రికెట్ కిరీటాకారులు ఎదిగి మానుకోటకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు వీరి ఎంపిక పట్ల కోచ్ మెతుకు కుమార్ ఆనందం వ్యక్తం చేశారు ఎంపికైన క్రీడాకారులు రాకేష్ ఈశ్వర్ తేజ్ వర్షిత్ విశ్వంత్ దర్శన్ మన్విత్ ఆకర్ష నందన్ రాజు తనై అభిలాష్ జిహాబ్ వర్షిత్ జీవన్ చంద్ ప్రేమ్ వర్షిత్ వంశీకృష్ణ తారక్ ఎంపికయ్యారు.

# విద్యార్థులకు టి షర్టుల పంపిణీ

**ప్రజాపక్షం/ గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం అక్ష్మీ పురం పాఠశాలలో విద్యార్థులకు టీ షర్టుల పంపిణి కార్యక్రమం జరిగింది.వివరాల్లోకి వెళితే గూడూరు మండలం లక్ష్మీ పురం తలపాటి గ్రామానికి చెందిన ధరావత్ శ్రీనువాస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టీ షర్టులు టైలు బెల్టులు పంపిణి చేయడం జరిగింది.ఈకర్య క్రమానికి ప్రధానోపాధ్యాయులు ఆయనకు కృతజ్ఞలు తెలిపారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ధరావత్ శ్రీనువాస్ వల గ్రామ పెద్దలు కూడా మంచి మనసుతో ముందుకొచ్చి పాఠశాలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు మువకులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లో రిజర్వేషన్లపైన చేసిన విమర్శలు వెనక్కు తీసుకోవాలి

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:**ఏజెన్సీ ప్రాంతాల్లో రిజర్వేషన్లపైన భీముని నరేష్ చేసిన విమర్శలు తక్షణమే వెనక్కు తీసుకోవాలని తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోడెం బాబు డిమాండ్ చేశారు. కన్నాయిగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి అత్యవసర సమావేశం నిర్వహించగా ఈ సమావేశంలో పాల్గొన్న పోడెం బాబు మాట్లాడుతూ సోమవారం గ్రామ పంచాయతీ గెజిట్ నోటిఫికేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని, భారత రాజ్యాంగం ఆదివాసీలకు ప్రత్యేకంగా 5వ షెడ్యూల్ ఏరియా ప్రకటించారు. ఈ ప్రాంతంలో 100 శాతం గిరిజనులకే ఇవ్వాలని చైర్మన్లు ఇవ్వాలని 50 శాతం వార్డు మెంబర్లు ఇవ్వాలని, భారత ప్రభుత్వం 1996లో రాజ్యాంగం ప్రకారం 73 రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా 1996 పేసా చట్టం ద్వారా తీసుకురావడం జరిగిందని, ఈ చట్టం ప్రకారం ఐదు షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనులకే సర్వ హక్కులుంటాయని, మిడి మిడి జ్ఞానంతో గిరిజనేతరులు చేస్తున్న అతస్య ఆరోపణలు గిరిజనేతరుడైన భీముని నరేష్ చేస్తున్న అసత్య ఆరోపణలు ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు గుండ్ల పాపారావు, పీరీల శ్రీనివాస్, ఆలం సంతోష్, యాలం మురళి, కోరం సమ్మయ్య, చిత్తరామయ్య, పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలకు సై అంటున్న కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి

### గ్రూపు రాజకీయాలు మళ్లీ మొదలు

### అధిక శాతంలో సర్పంచ్‌లకు పోటీకి సిద్ధమవుతున్న యువత




**ప్రజాపక్షం /గూడూరు;** స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రధాన పార్టీలు కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి సై అంటున్నాయి.అప్పడే గూడూరు మండల కేంద్రంలో గ్రూపు రాజకీయాలు పారంభమయ్యాయి. ఎన్నికల కోడ్ ఎప్పుడు వస్తుంది అని యువత ఎదురుచూస్తున్నారు. వివరాల్లోకి వెళితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పనులు చక చక చేస్తుండగా ఈసారి ఎక్కువ మొత్తంలో యువత సర్పంచ్ పోస్టుకు సిద్ధమవుతున్నారు. గూడూరు మండల కేంద్రంలో ఎక్కడ చూసినా గుంపులు గుంపులుగా చేరి మా పార్టీ గెలుస్తుంది అంటే మాపార్టీ గెలుస్తుందని ఎవరికి వారు అంచనా వేసుకుంటున్నారు. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి ఎక్కువ మొత్తంలో సీట్లు సాధించేందుకు మండల పార్టీ నాయకలు పనులు ప్రారంభించగా కార్యకర్తలను ప్రజలను కలుపుపోయేందుకు సిద్ధమవుతున్నారు. అయితే గతంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఎన్నికలకు సిద్ధపడగా కోర్టు దానికి బ్రేకులు వేసింది. చాలా రోజుల నుండి ఆకేసు వాయిదాల పర్వం కోనసాగుతుండగా హైకామాండ్ దగ్గరికి వెళ్లి చర్చించి కోర్టు తెలిపిన ప్రకారం పాత పద్ధతిలోనే ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధమైంది అయితే ఒక్కసారిగా గతంలో పోటి చేసేందుకు సిద్ధపడ్డ అభ్యర్థులు డీలపడిపోయారు,ఇప్పటికే పెద్ద మొత్తంలో ఎస్సి ఎస్టీ అభ్యర్థులకు పదవులను కట్టబెడుతుండగా అతి తక్కువ శాతంలో బీసీలకు పదవులు దక్కనున్నాయి.అయితే బీసీ జనరల్ ఉన్న చోట పెద్ద మొత్తంలో పోటి ఆసక్తి నెలకొంది. ఏదేమైనా ఎవరు ఎత్తులు వారు వేస్తూ పంచాయతీ ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధపడుతున్నారు.

## రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన పైడాకుల ఆశోక్

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా రెండవ సారి ఎన్నికైన పైడాకుల ఆశోక్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన గోవిందరావుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు దాసరి సుధాకర్ జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గొంది కిరణ్ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొన్నం సాయి తేజ యూత్ కాంగ్రెస్ నాయకులు మణి చందు తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ వర్కర్స్‌కు జ్యూస్ బాటిల్స్ పంపిణీ

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హమాలీ వర్కర్స్‌కు జ్యూస్ బాటిల్స్ పంపిణి చేశారు. మంగళవారం వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని రామచంద్రాపురం గ్రామంలోని హమాలి వర్కర్క్‌కు ఆరోగ్యంగా, బలంగా ఉండడానికి న్యూట్రిషన్ జ్యూస్ బాటిల్స్‌ను ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఆముదాల భూపాల్‌రెడ్డిచేతులమీదుగాపంపిణీచేయడం జరిగింది.

## సీనియర్ ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలి

**ప్రజాపక్షం/జనగామ:** సీనియర్ ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావా రవి అన్నారు. జిల్లా కేంద్రంలోని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రావు అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి వారు హాజరై మాట్లాడుతూ విద్యాహక్కు చట్టం అమలు, ఎన్సీటీఈ నోటిఫికేషన్‌కి పూర్వకం నియామకమైన ఉపాధ్యాయులకు టీఈటీ నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పిలుపుమేరకు మంగళవారం టీఎస్‌యూటీఎఫ్ అన్ని జిల్లాల నుండి ప్రధానమంత్రి కార్యాలయానికి గ్రీవెన్స్ పోర్టల్ ద్వారా మెమోరాండం సమర్పించామని తెలిపారు. టెట్ పరీక్షను 2010కి ముందు నియామకమైన ఉపాధ్యాయులకు మినహాయింపును ఇస్తూ విద్యాహక్కు చట్టాన్ని సవరించాలనివారుడిమాండ్‌చేశారు.రాష్ట్ర కార్యదర్శిరంజిత్‌కుమార్,నాయకులుపాల్గొన్నా రు.

## కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/తొర్రూరు:** మండలంలోని చెర్లపాలెం గ్రామంలో అనుమాండ్ల మాధవరెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి యాదవ సంఘం కమ్యూనిటీ హాల్‌కు సొంత నిధులు కేటాయించి మంగళవారం కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చెర్లపాలెం గ్రామస్తులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తానని చెప్పారు.పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాదరావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు,నాయకులు, చెర్లపాలెం గ్రామ అధ్యక్షుడు,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం



**ప్రజాపక్షం/ములుగు:**1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదించబడిందని, ఇట్టి దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జాతీయ తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు గంపల శివకుమార్ అన్నారు. దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఏటూరునాగారం మండల కేంద్రంలో ప్రజా సంఘాల నాయకులు గంపల శివకుమార్ అధ్యక్షతన భారత రాజ్యాంగం పరిరక్షణ కోసం ర్యాలీ కరపత్రం ఆవిష్కరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మైనార్టీ, ముదిరాజ్, మాల మహానాడు, ఎంఆర్‌పిఎస్, నేతకాని, ఇతర ప్రజా సంఘాల నాయకులు ఎండి ఖలీల్ ఖాన్, చిటమట రఘు, చెన్నూరి బాలరాజు, వావిలాల నరసింహారావు, గంపల శివకుమార్, దుర్గం లక్ష్మీకాంత్, కర్నే రమేష్, గద్దల నవీన్‌లు మాట్లాడుతూ భారత దేశానికి నవంబర్ 26న రాజ్యాంగ రచన పూర్తి చేసుకొని ఆమోదించబడిందని అన్నారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు చిటమట రఘు, చెన్నూరి బాలరాజు, ఎండి ఖలీల్, వావిలాల నరసింహారావు, గంపల శివకుమార్, కుక్కల రాములు, ఉమాగాని రమేష్, దుర్గం లక్ష్మీకాంత్, కర్నే రమేష్, గద్దల నవీన్, రంజిత్, నావత్ కిరణ్, ఎజాజ్, వడిదల హనుమంతు, పాగా నాగరాజు, కందుకూరి రతన్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక విలువలు బిఆర్ఎస్‌కు లేవు



**ప్రజాపక్షం/ములుగు:**కాంగ్రెస్ పార్టీని విమర్శించే నైతిక విలువలు బిఆర్ఎస్‌కు లేవని ములుగు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటోజు పావని అన్నారు. మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలో మహిళా ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మహిళా కాంగ్రెస్ మండలాధ్యక్షురాలు గుంటోజు పావని మాట్లాడుతూ సానికొమ్ము రమేష్ రెడ్డి కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఓట్ల కోసం రాత్రికి రాత్రే ప్రజల ఖాతాల్లో డబ్బులు జమ చేసి ఓట్లను దండుకున్న చరిత్ర బిఆర్ఎస్ పార్టీకి ఉందన్నారు. దేశానికి గణతంత్రాన్ని ప్రసాదించిన పార్టీ అని తెలిపారు. మంత్రి సీతక్క ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసే సందర్భంగా ఒక సాధారణ మహిళగా తానే స్వయంగా ఇందిరమ్మ చీరను కట్టుకొని, అందరూ స మానమే అనే నినాదంతో తన నిర్మలత్వాన్ని, సహజ గు ణాన్ని చాటుకుంటే, బిఆర్ఎస్ పార్టీ నాయకులేమో ము లుగు జిల్లా అభివృద్ధికి అడగడుగున అడ్డ పడుతూ రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్న నీచమైనతత్వంతో బతుకుతున్నారని, ఇకనైనా కాంగ్రెస్ పార్టీ చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ములుగు పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పిట్టల రాధిక, ములుగు పట్టణ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జక్కుల స్వర్ణ, ములుగు పట్టణ మహిళా కాంగ్రెస్ కార్యదర్శి అల్లూరి సంధ్య, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# బిసిలకు 42శాతం రిజర్వేషన్‌తో ఎన్నికలు

### రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి డాక్టర్ రమేశ్



**ప్రజాపక్షం/తొర్రూరు :** స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42శాతం రిజర్వేషన్‌తో కలిపి ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం 42శాతం రిజర్వేషన్ సాధన సమితి, బిసి, ఎస్‌సి, ఎస్‌టి ఐక్యవేదిక ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో విశ్రాంతి భవనం నుండి ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ధర్నా చేపట్టారు. అనంతరం వరంగల్ ఉమ్మడి జిల్లా బిసి, ఎస్‌సి, ఎస్‌టి జెఎసిచైర్మన్ ప్రొఫెసర్ చందా మల్లయ్యతో కలిసి డాక్టర్ కూరపాటి రమేశ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సర్పంచ్ ఎన్నికలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. 42శాతం బిసిలకు రిజర్వేషన్ కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో ప్రకటించి బిసిల ఓట్లతో గెలిచి స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు అన్యాయం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేయకుండా ఎన్నికలు నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే కేంద్రం నుండి 3వేల కోట్ల రూపాయలు మార్చి నెలలోగా విడుదల అవుతాయనే సాకుతో ఎన్నికలు నిర్వహిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీల అఖిల పక్షాన్ని ఏర్పాటు చేసి ఢిల్లీకి వెళ్లి రానున్న శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టే విధంగా ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు రాంపాక సుధాకర్, మహరాజ్, అనపురం వెంకన్నగౌడ్, సముద్రాల సోమయ్య, కొత్తూరు రమేశ్, కొదునూరు సధాకర్, కుమారస్వామి, కస్తూరి పులేందర్, బొరిశెట్టి అల్లాబాబు, డొనక ఐలయ్య, పుప్పాల మధుకర్, చిట్యాల శంకర్, కొండ యాకయ్య, ఎండి.మైపాషా, బొమ్మన వెంకన్న పాల్గొన్నారు.

## చీరల పంపిణీలో అవకతవకలను నివారించాలి

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**ప్రభుత్వం ఎంతో గొప్పగా చెప్పుకుంటున్న ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని అవకతవకలు లేకుండా పంపిణీ చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లాకావత్ నరసింహ నాయక్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలో మీడియా నరసింహనాయక్ మాట్లాడుతూ గతంలో కేసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి మహిళకు బతుకమ్మ చీరను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో కేవలం మహిళా సంఘాల్లో ఉన్నవారికే ఇందిరమ్మ చీరలు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ప్రతి మహిళకు చీర అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాక చీరల పంపిణీ కార్యా్క్రమం మహిళా సమాఖ్య వి వోఎల ఇండ్ల వద్ద నిర్వహించడం వల్ల కొందరు మహిళలకు సమస్యలు తలెత్తుతున్నాయని వారికి వ్యతిరేకంగా ఉన్నవాళ్లు వారి ఇంటి వద్దకు వెళ్లి చీర తీసుకొనే పరిస్థితులు లేనందున పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ పంచాయతీ కార్యలయం లేదా సంబంధిత శాఖ కార్యలయంలో పంపిణీ చేయాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం నాయకులు అధికారులు స్పందించి చీరల పంపిణీ లో ఎలాంటి అవకతవకలు లేకుండా గ్రామ పంచాయతీలు లేదా మహిళా సమాఖ్య ఉప కార్యాలయల వద్ద పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు పంపిణీ అవకతవకల వివాదాస్పదమైతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

## లక్నవరం తైబందీని వెంటనే ప్రకటించాలి

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండలంలో పసరలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం తీగల ఆదిరెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తుమ్మల వెంకటరెడ్డి తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ లక్నవరం చెరువు కింద తైబందిని వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సంవత్సరము లక్నవరం చెరువు కింద అధిక వర్షాలతో పంట దిగుబడులు పూర్తిగా తగ్గిపోయాయని ఎకరాకు 20 బస్తాలు కూడా అంటే 14,15 క్వింటాలు రావడం లేదని పేర్కొన్నారు గత సంవత్సరం రబీలో వడగండ్ల వాళ్లతో రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు ఇప్పటికే చెరువులో నీరు 33ఫీట్లు నీరు నిల్వ ఉన్నాయి ఈ సంవత్సరము సుమారు 6500 ఎకరాల దాకా ఇచ్చే అవకాశం ఉన్నది తైబంది ముందుగా ప్రకటిస్తే రైతులు అందుకు రబీసీజన్లో రైతులు పనులకు సిద్ధమవుతారని పేర్కొన్నారు అధికారులు వెంటనే లక్నవరం తైబందీని ప్రకటించాలని రంగాపురం కోట శ్రీరామ్‌పతి కాలువలు పూర్తి ఆయకట్టుకు నీరందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో గుండు రామస్వామి కాప కోటేశ్వరరావు శ్రీనివాస్ రెడ్డి సూర్యనారాయణ సదానందం తదితరులు పాల్గొన్నారు.

## గీతన్న రణభేరి బహిరంగ సభ

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** తెలంగాణ రాష్ట్రంలో కల్లు గీత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని 2023 శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేయాలని ఈనెల 28న ఉద్యమాలు పోరాటాల పురిటి గడ్డ సూర్యపేట జిల్లాలో నిర్వహించబడుతున్న గీతన్న రణభేరి బహిరంగ సభకు జిల్లా లోని గౌడ, కల్లుగీత కార్మికులు వేలాదిగా తరలిరావాలని జిల్ల కార్యదర్శి బాల్నె వెంకట మల్లయ్య పిలుపునిచ్చారు. మండలంలోని షాపెల్లి గ్రామంలో సుభాష్‌గౌడ్ అధ్యక్షతన పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ నవంబర్ 28, 29, 30వ తేదీలలో సూర్యపేట పట్టణంలో జరుగుతున్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర 4వ మహాసభలు జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కేజీకేఎస్ నాయకులు శ్రీను, కొమురయ్య, సురేష్, వెంకన్న, కొమురయ్య, రమేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఒకే స్కూలుకు రెండు పేర్లు



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** హన్మకొండ జిల్లా కేంద్రం లోని రెడ్డి కాలనీలో వికాస్ స్కూల్ పేరిట పర్మిషన్ తీసుకొని మాస్టర్ జి స్కూల్ పేరుతో కొనసాగిస్తున్నట్లు వామపక్ష విద్యార్థి సంఘాలు స్పష్టమైన ఆధారాలు చూపించినప్పటికీ హన్మకొండ జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవట్లేదని, చర్యలు తీసుకోకపోవడంలో ఉన్న ఆంతర్యం ఏంటని వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు ప్రశ్నించారు.బుధవారం హన్మకొండ జిల్లా కేంద్రంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో హన్మకొండ కలెక్టరేట్ కార్యాలయంలో ఉన్న ఇన్చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి, మండల విద్యాశాఖ అధికారులను విద్యార్థి సంఘాల ప్రతినిధులు కలిసి ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ కొనసాగిస్తున్న మాస్టర్ జి స్కూల్ ను తక్షణమే మూసివేయాలని, విద్యార్థుల విద్యా సంవత్సరం నష్టపోకుండా వేరే స్కూలుకు షిఫ్ట్ చేయాలని, విద్యార్థుల వద్ద వసూలు చేసిన అన్ని రకాల ఫీజులను తక్షణమే విద్యార్థుల తల్లిదండ్రులకు తిరిగి ఇప్పించాలని, మాస్టర్ జి పేరుతో ఎలాంటి పర్మిషన్ లేకున్నా విద్యార్థులను, తల్లిదండ్రులను, సంబంధిత అధికారులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని మోసం చేస్తూ స్కూల్ నడిపిస్తున్న యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఈ రకమైనటువంటి స్కూల్స్ జిల్లాలో అనేకం కొనసాగుతున్నాయని తక్షణమే వాటన్నింటిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు.లేకపోతే వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగిస్తామని సంబంధిత విద్యాశాఖ అధికారులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మొగిలి వెంకటరెడ్డి(పి.డి.ఎస్.యు), గడ్డం నాగార్జున (ఏ.ఐ. ఎఫ్.డి.ఎ స్), భాష బోయిన సంతోష్ (ఏఐఎస్ఎఫ్),బి.నరసింహారావు (పి.డి.ఎస్.యు), మంద శ్రీకాంత్ (ఎస్.ఎఫ్.ఐ), డానియల్ (పి.డి.ఎస్.యు) ప్రణీత్ (ఏఐఎస్ఎఫ్), జస్వంత్(ఎస్ఎఫ్ఐ) పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలకు పూర్తి నష్టపరిహారాన్ని అందించాలి

మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్‌గౌడ్

**ప్రజావాణి / పటాన్‌చెరు :** నాలుగు నెలలు గడుస్తున్నా భాదితులను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వాం అబద్దపు లెక్కలతో భాదిత కుటుంబాలను మభ్యపెట్టి ప్రయత్నం చేస్తున్న కార్మిక శాఖ మంత్రి ,మాజీ మంత్రి హరీష్ రావు బహిరంగ లేఖను స్పందించిన ముఖ్యమంత్రి ఈ సందర్బంగా ఇస్నాపూర్ మున్సిపల్‌లోని తనకార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ జెడ్పిటీసీ గడీల శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్స్‌పల్ పాశమైలారం పారిశ్రామిక వాడలో సిగాచి పేలుడు ఘటన జరిగి నాలుగు నెలలు కావస్తున్నా ఇంతవరకు బాదిత కుటుంబాలకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందలేదని ఆయన మండిపడ్డారు. మాజీ మంత్రి వర్యులు హరీష్‌రావు చొరవతో కలెక్టరేట్ ముట్టడించి బాదితుల కుటుంబాలతో కలిసి అందోళన చేస్తే రూ 25 లక్షల రూపాయలు చెల్లించారు. మిగతా 75 లక్షలు రూపాయాలను ఎప్పుడు ఇస్తారో అని ఎదురుచూస్తున్న మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ,జిల్లా అధికార యంత్రాంగం ఏం సమాదానం చెబుతారని నిలదీసారు. పేలుడు ఘటనకు సంబందించిన కేంద్ర ,రాష్ట్ర శాఖలు పరిశ్రమ యాజమాన్యం లోపం వలన సంఘటన జరింగిందని హై కోర్టు కు రిపోర్టును అందించిన తరువాత న్యాయస్థానం తీర్పును కూడా లెక్క చేయకుండా వారిని శిక్షించకుండా ఎందుకు వారికి రక్షణ కల్పిస్తున్నారో ఎవరి స్వార్థం కోసం అదికారులు పనిచేస్తున్నారో అర్థం పరిస్థితి ఏర్పడిందన్నారు. ఘటన స్థలానికి వచ్చి స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన ఒక కోటి రూపాయలకు గాను కేవలం రూ. 25



లక్షలు మాత్రమే ఇచ్చారని మిగతా రూ.75 లక్షలు ఎప్పుడు ఇస్తారో చెప్పాలని ముఖ్యమంత్రి కి బహిరంగ లేఖ రాసిన కూడా ఏ మాత్రం చిత్తశుద్ది లేకుండా వ్యవహరించడం సరికాదని ఆయన అన్నారు.జిల్లా అదికార యంత్రాంగం సిగాచి మృతుల కుటుంబాలకు త్వరితగతిన పూర్తి స్థాయిలో నష్టపరిహారాన్ని అందించాలని లేని పక్షంలో మరొక్కసారి ఉద్యమించి వారి పక్షాన పోరాడుతామని హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

హౌసింగ్ డిఈ ఆదేశం

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** మండలంలో లబ్దిదారులకు మంజూరైన ఇందిర్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని హౌసింగ్ డిఈ కవితా స్రవంతి ఆదేశించారు. మంగళవారం మండల పరిధిలోని నిర్మల్‌నగర్‌లో పర్యాటించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు పరిశీలించారు. నిర్మాణం పూర్తి చేసుకోని గృహప్రవేశాలు నిర్వహించిన లబ్దిదారులతో మాట్లాడారు. బిల్లుల చెల్లింపుల్లో ఏమైన సమస్యలు తలేత్తితే సంబంధిత అధికారులకు తెలుపాలని సూచించారు. అనంతరం ఆమే మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరి చేస్తుందని, మంజూరైన లబ్దిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణం చేపట్టి పనులు పూర్తి చేసుకోవాలని పేర్కొన్నారు. బిల్లుల చెల్లింపుల్లో సాంకేతిక ఇబ్బందులు ఎదురైతే స్థానిక ఎఈలను సంప్రదించాలని లబ్దిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రాంరెడ్డి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మహిళలకు వడ్డీ లేని రుణాలను పెంచాలి

-ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



**ప్రజాపక్షం/చేర్యాలః** తెలంగాణ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు పంపిణీ చేస్తున్న వడ్డీ లేని రుణాల పరిమితిని పెంచాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కోరారు. మంగళవారం చేర్యాల వేదికలో నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాలు, గ్రామాలలో రూ.1,55 కోట్లు వడ్డీ లేని రుణాలను మంజూరు చేశారు.సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని, మహిళలను కోటిశ్వర్లను చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని, సంకల్పం ఉంటే ఆ భగవంతుడు కూడా మనకు తోడుంటాడని అన్నారు.అడిషనల్ ఆర్డీవో సుధీర్, తహసీల్దార్ దిలీప్ నాయక్, గ్రామ మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళాలు అందించిన దాత

బిఆర్ఎస్ పార్టీ ప్రదాన కార్యదర్శి మంతూరి శశి కుమార్

**ప్రజావాణి / మునిపల్లి :** పురాతన శ్రీ వీరాంజనేయ స్వామి గుడి నిర్మాణానికి 51,116ల రూపాయలు విరాళాలు బిఆర్ఎస్ పార్టీ ప్రదాన కార్యదర్శి న్యాయవాధి మంతూరి శశి కుమార్ ఆలయ సిబ్బందికి అందించారు.ఆలయ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించాఉ. బిఆర్ఎస్ నాయకులు హైదలాపూర్ విఠల్, ,ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

## రాహుల్ ,రేవంత్ చెప్పినా పోటీ చేయను

మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి

సంచలన వ్యాఖ్యలు

**ప్రజావాణి / సంగారెడ్డి :** తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే జగారెడ్డ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేయనని తన బార్య నిర్మలను బరిలో దింపుతున్నట్లు స్పష్టం చేవారవువ. రాహుల్ గాంధీ ,రేవంత్‌రెడ్డి వచ్చి మాట్లాడినా తన నిర్ణయం మారదన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా నిర్మలనే బరిలో ఉంటారనే విషయం నియోజకవర్గ కాంగ్రెష్ కార్యకర్తలుకు నాయకులు గుర్తుంచుకోవాలాన్నరు. ఇవాళ సంగారెడ్డిలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో టీజీఐఐసి చైర్‌పర్సన్ తన భార్యనిర్మలతోకలిసి ఆయన సర్పంచ్ దిశా నిర్దేశం చేశారు. మనం అధికారంలో లేనప్పుడు కష్టకాలంలో ఎవరైతే కాంగ్రెస్ కండువా కప్పుకుని తిరిగారో డబ్బులు లేకున్నా వారినే సర్పంచ్ అభ్యర్తిగా నిలబెట్టి గెలిపించాలని సూచించారు. స్థానిక సంస్తల ఎన్నికల్లో పార్టీ విదేయులకే ప్రాదాన్యత ఇస్తానున్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఇతర పార్టీలో గెలిచిన వారిని కాంగ్రెస్ లో చేర్చుకోనని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ కాంగ్రెస్ సర్పంచ ఓటమికి ప్రయత్నం చేసే వారిని సహించబోమని జగ్గారెడ్డి హెచ్చరించారు. పార్టీలో ఎంతటి వారినైనా క్షమించానన్నారు. కాగా జగ్గారెడ్డి వచ్చే ఎన్నికల్లో ఎవరు చెప్పినా పోటీ చేయనని ప్రకటించడం రాష్ట్ర రాజయ వర్గాల్లో హట్ టాపిక్ మారింది.



## నల్లకుంటను ఎర్రకుంటగా మార్చిన హెటిరో డ్రగ్స్ యూనిట్-1పై చర్యలు లేవి?

జిల్లా తెలంగాణ పోల్యూషన్

కమిటీ జెఎసి అద్యక్షుడు అశోక్

**ప్రజావాణి / గుమ్మడిదల :** వ్యర్థ రసాయనాల వల్ల నల్లకుంటను ఎర్రకుంటగా మార్చిన హెటీరో డ్రగ్స్ యూనిట్ 1 పరిశ్రమపై ప్రభుత్వ అధకారులు చర్యలు తీసుకోవాలని మంగళవారం గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని తహసీల్దార్ పరమేశం మున్సిపల కమిషనర్ దశరథ్‌ల కు వినతి పత్రాన్ని అందజేశారు. ఇట్టి కార్యక్రమంలోసంగారెడ్డి జిల్లా తెలంగాణ పోల్యూషన్ కమిటీ జేఏసి అశోక్ తెలంగాణ స్టేట్ జాక్ అద్యక్షురాలు ఆర్ లక్ష్మి , కన్వీనర్ మాన జేఏసి సభ్యులు చంద్రారెడ్డి ముఖ్యులుగా పాల్గొన్నారు ఈసందర్బంగా జేఏసి సభ్యులు మాట్లాడుతూ గత మూడు నెలల నుండి జరుగుతున్నటువంటి పోరాటం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించినప్పటికి అదికారుల్లో మాత్రం చలనం రాకపోవడానికి కారణం ఏమిటో అని పరిశ్రమ యజమాన్యాలు ఇస్తున్న నజరానాలకు తలొగ్గకుండా గ్రామీణ ప్రజల ముప్పును పరిగణలోకి తీసుకొని వెంటనే సంబందిత అదికారులు రసాయన వ్యర్థ జలాలను వదులు



తున్న పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని లేని పక్షాన ఉద్యమాన్ని నిలబడి రాబోయే రోజుల్లో మాకు జరిగే ముప్పును గుర్తించి వ్యర్థ జలాలను వదిలి చెరువు కుంటలను కలుషితం చేసిన పరిశ్రమలపై తగిన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తహసీల్దార్ పరమేశం మాట్లాడతూ ప్రజల సమస్యను పై అధికారులను తెలియజేసినప్పటికి వారు ఇచ్చిన సూచనలు ప్రకారం విధులు నిర్వహిస్తామని పశు సంరక్షణ కోసం వెటర్నేటి డాక్టర్లను అందుబాటులో ఉంచుతామని తెలిపారు. గ్రామ ప్రజలు బాల్ రెడ్డి, మంగయ్య, బాలరాజు గౌడ్, యాదగిరి ,స్వేచ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ఎల్లయ్య, నాయకులు చిమ్ముల గోవర్దన రెడ్డి కావాలి ఐలేష్, కొత్తపల్లి ,మల్లేశం గౌడ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవాలి

టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**ప్రజావాణి / కొండాపూర్ :** సంగారెడ్డి నియోజకవర్గం లో ని 84 గ్రామ పంచాయతీలకు గాను అన్ని గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. మంగళవారం సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృ సమావేశాన్ని మల్కాపూర్ వెంకటేశ్వర్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొని మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నకల్లో నాయకులు కార్యకర్తలు సమిష్టిగా విబేదాలకు చోటు ఇవ్వకుండా సామరస్యంగా అభ్యర్థులనుఎంపిక చేసుకొని సమన్వయంతో పనిచేస కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని నాయకులకు ,కార్యకర్తలకు సూచించారు.గెలిచిన వెంటనే ముఖ్యమం త్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి గ్రామ పంచాయతీలకు కావాల్సిన నిధులను



ఇప్పించే బాధ్యత తీసుకుంటానన్నారు. వచ్చే నిధులతో గ్రామాలను అబివృద్ధి చేసుకోవాలన్నారు. టీజీఐఐసి చైర్మేన్ నిర్మల జగ్గారెడ్డి ,ఆత్మకమిటీ చైర్మేన్, వై,ప్రభు, సీ డీసీ చైర్మన్, రాంరెడ్డి, మార్కెట్ కమిటీచైర్మన్ కుమార్, రాంచందర్, నాయక్ సోసైటీ వై ప్రభు ,సీడీసీ చైర్మన్ రాంరెడ్డి మార్కెట్ కమిటీ చైటీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ర్మన్‌రాంచందర్ నాయక్, సోసైటీ చైర్మన్లు మాజీ సర్పంచులు ,మాజీ ఎంపిటీసీలు, సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జులకంటి అంజనేయులు ,మాజీ గ్రంథాలయ చైర్మేన్ తోపాజీ అనంతకిషన్, సంగారెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరి కొయ్యల దహనంతో నేలకు, పర్యావరణానికి ముప్పు

వ్యవసాయ అధికారి రాజేష్

**ప్రజాపక్షం/అలాదుర్గం:** వరి కొయ్యలు కాల్చడం పై రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు గతంలో వరి పంటను కొడవళ్లతో మొదళ్ల వరకు కోసేవారు. పశువులు ఎక్కువగా ఉండటంతో గడ్డిని కుప్పలు కుప్పలుగా పశుగ్రాసం కోసం నిల్వ చేసేవారు. ప్రస్తుతం సాగు విధానంలో మార్పులొచ్చాయి. పశువుల సంఖ్య తగ్గిపోవడంతో యంత్రాలను విరివిగా వినియోగిస్తున్నారు. హార్వెస్టర్లతో వరి పైరును పైకి కోయడంతో కొయ్యలు పెద్దగా మిగిలిపోతున్నాయి. అవసరమున్న రైతులు కొంత గడ్డిని తీసుకొచ్చుకొని, మిగిలిన దానిని అక్కడే వదిలేస్తున్నారు. దీంతో దున్నే సమయంలో నాగళ్లకు అడ్డుగా వస్తున్నాయని రైతులు వరి, మొక్కజొన్న కొయ్యలతో పాటు గడ్డిని కాల్చివేస్తున్నారు. దీంతో అధిక నష్టాలు వచ్చే అవకాశముందని, వరికొయ్యలను తగులబెట్టొద్దని వ్యవసాయాధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. కలియదున్నితే కలిగే ప్రయోజనాలు వరి కొయ్యలను నేలలో కలియదున్నడంతో సేంద్రీయ కర్బనశాతం పెరిగి దిగుబడులు 5 నుంచి 10 శాతం వరకు పెరిగే అవకాశముంది.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎన్సాన్‌పల్లి ఆదర్శం

కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సత్యనారాయణ

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ః** కాంగ్రెస్ ప్రభుత్వం స్వంత ఇళ్లులేని పేద ప్రజల కోసం తీసుకొవచ్చిన ఇందిరమ్మ ఇండ్ల పథకంను సద్వినియోగం చేసుకోవడంలో ఎన్సాన్‌పల్లి గ్రామ ప్రజలు ఆదర్శంగా నిలుస్తున్నారని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కట్కూరి సత్యనారాయణ అన్నారు. మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రజా ప్రభుత్వ సహకారంతో గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. రుణమాఫీ,ఉచిత కరెంట్, ఉచిత బస్సు ప్రయాణం,చీరల పంపిణీ,ఆరు గ్యారంటీల అమలుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా నిరూపించుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడు శ్రీ నివాస్‌రెడ్డి,కాంగ్రెస్ నాయకులు పంపరి రాజు ,రేపాక కనకయ్య,వెంకటేశం,రాజెల్లి కనకయ్య,నాగి నర్సయ్య సందిరి రవి పాల్గోన్నారు.

## భర్త ఇంటి ముందు భార్య నిరసన

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ః** వేరే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్న తన భర్త తనను,తన పిల్లలను ఇంట్లో నుండి గెంటేశాడని పోలీసులు జోక్యం చేసుకుని తనకు న్యాయం చేయాలని కోరుతూ మంగళవారం నారాయణరావుపేట మండల కేంద్రానికి చెందిన బాల్ లక్ష్మి అనే మహిళ తన పిల్లలతో కలిసి భర్త ఇంటి ముందు నిరసన చేపట్టింది. నారాయణరావుపేటకు చెందిన తనకు అదే గ్రామానికి చెందిన భూంరాజుతో 2005లో పెద్దల సమక్షంలో తమకు వివాహం జరిగిందని,తమకు 18 ఏళ్ల కుమారుడు, 16 ఏళ్ల కుమారు సంతానం ఉండగా,కొద్ది కాలం నుండి తన భర్త తమ ఇంటి సమీపంలోని మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకొని,నిత్యం తనను,తన పిల్లలను తిడుతూ,కొడుతూ చివరికి ఇంట్లో నుండి గెంటివేశాడని తెలిపింది. పలుమార్లు పెద్దల సమక్షంలో మాట్లాడినప్పటికీ అతడు తీరు మార్చుకొవడంలేదని వాపోయింది.

# మహిళా సాధికారత తోనే రాష్ట్రం వేగంగా అభివృద్ధి

## వైద్య ఆరోగ్య కుంటుంబ సంక్షేమ మంత్రి దామోదర్‌రాజనర్సింహ

**ప్రజావాణి / సంగారెడ్డి :** జిల్లాలోని అందోల్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు వడ్డీ లేని ఋణాలను పంపిణి చేశారు. మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతి మహిళఋూ సంఘాల ఆద్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ ,టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై చెక్కులను అందజేశారు. మహిళలను చైతన్యం చేస్తేనే సమాజంలో నిజమైన మార్పు వస్తుందని మహిళా సాదికారతే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అందోల్ నియోజకవర్గంలోని 4039 మహిళా సంఘాలకు రూ. 4.52కోట్లు జిల్లాలో 15909 సంఘాలకు మొత్తం రూ. 18.25 కోట్లు వడ్డీ లేన ఋణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాలు ఆర్థిక అభివృద్ధికి మార్గదర్శలు అవుతున్నాయని మంత్రి అన్నారు. పావల వడ్డీ, ఋణాలను ప్రవేశ పెట్టిన ఘనత డాక్టర్ వై ఎస్ రాజశేఖర్‌రెడ్డిదే 1994 లోనే మహిళఋూ సంఘాలను బలోపేతం చేసిన ప్రభుత్వ నాయకత్వం ఆయనదే అన్నారు. కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం కూడా సంఘాలకు మద్దతు ఇచ్చింది అయితే గత పదిసంవ్సత్సారాలుగా మహిళా సంఘాలకు వడ్డీ లేని ఋణాలను గురించిన మాటే లేకుండాపోయిందన్నారు. ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను తిరిగి ఆర్థికంగా బలపరుస్తోందని మంత్రి దామోదర్ తెలిపారు. అభయ హస్తం ,ఆమ్ ఆద్మీ ,బీమా, గృహ జ్యోతి, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ , ఇందిరమ్మ ,ఇండ్లు , మహిళలకు క్యాంటీను పెట్రోల్ పంపుల కేటియింపు ,సన్నబియ్యం ,దాన్యం కొనుగోలు కేంద్రాల్లో గ్రూపుకు బాగస్వామ్యం ప్రజా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాని ఆయన గుర్తు చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలు ఇందిరమ్మను అత్యధిక మెజార్టీతో ఎన్నుకున్న విషయాన్ని ప్రస్తావిస్తూ ఇందిరమ్మ ఉక్కు మహిళ బ్యాంకులను జాతీయకరించిన ఘనత ఆమేదే అన్నారు. భూమి లేని పేదలకు భూములు కేటాయించిన వారి జీవితాల్లో వెలుగులు నింపింది. కూడా ఇందిరమే అన్నారు. సింగూరు ప్రాజెక్టును టూరిజం హాబ్‌గా అభివృద్ధి చేస్తుండడ



సుల్తాన్ పూర్‌లో జెఎన్టీయూ నర్సింగ్,పాలిటెక్నిక్, మోడల్ కాలేజీ ఏర్పాటు గురకులాలు ,సంక్షేమ హాస్టళ్ల ప్రభుత్వ ఆసుపత్రులు ఆప్ గ్రేడేషన్ ప్రాదాన్యతతో కొనసాగుతున్నాయని వివరించారు. మహిళలు బాద్యత నిబద్దత కుటుంబాలను నిలబెట్టి శక్తి కలిగిన వారు ఆలోచన శక్తి మహిళలో ఆపారంగా ఉందన్నారు. విద్యావంతులు చేసి నైపుణ్యాలను పెంపొందిస్తే సమాజ అభివృద్ధి సమాజ అబివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. ప్రపంచంలో ఏ దేశమైన మహిళా సాదికారత ఉన్నప్పుడే అభివృద్ధి చెందుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాదురి, పిడి డిఆర్డీఓ జ్యోతి జిల్లా సమాఖ్య అద్యక్షురాలు ఫిరిష వివిద మండలాల సమక్ష అద్యక్షులు సభ్యులు సంబందిత శాఖల అధికారులు ప్రజా ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** అల్లదుర్గ్ మండలంలోని గడి పెద్దాపూర్ రైతులను మంగళవారం ఏఈఓ విట్టల్ రావు ఆధ్వర్యంలో సిద్దిపేట ఆయిల్ ఫామ్ తోటలను సందర్శించడానికి వెళ్లారు. బ్యాక్ పద్ధతిలో కంపెనీ ఉత్పత్తిని కొనుగోలు చేసేందుకు ఒప్పదం చేసుకోవడంతో రైతులు ఉత్సాహంగా ముందుకు వస్తున్నారనీ ఆయిల్ పామ్ మొక్కలు నాటిన నాలుగు సంవత్సరముల తరువాత ఎకరానికి 1012 టన్నుల దిగుబడి వస్తుందని ప్రస్తుతం ఒక్క టన్ను ఆయిల్ పామ్ గెల ధర రూ. 19681/. ఈ లెక్కన సంవత్సరమునకు రూ. 2,00,000/ ఆదాయం వచ్చి ఖర్చులు పోను ఒక ఎకరానికి సంవత్సరమునకు రూ. 1,50,000/ పొందవచ్చనీ తెలియజేశారు. రైతులు తమ ఆయిల్ పామ్ ఉత్పత్తులను ఫ్యాక్టరీ వరకు రవాణా చేసుకొనుటకు అధిక ఛార్జీలు కేటాయించవలసి రావడం వలన కంపనీ వారు రైతులకు ఇబ్బంది కలుగకుండా ప్రతి 15 km లకు ఒక కలెక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని కంపనీ వారు గెలలను కొనుగోలు చేసిన తరువాత నియమ నిబందనల ప్రకారం వారం రోజులలోపు రైతు కాతాకు డబ్బు జమ చేయబడుతుందని తెలియజేశారు. వ్యవసాయ విస్తరణ అధికారి విఠల్ రావు, రైతు దుర్గారెడ్డి, మాజీ ఎంపీటీసీ విఠల్ రెడ్డి, పెద్దాపూర్ చేవెళ్ళ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# సంగీతంతో విద్యార్థులకు ఎంతో ప్రయోజనం

## జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్తయ్య

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** సంగీతం వినడం, పాడడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్త య్య అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం హిందుస్తానీ క్లాసికల్ న్యూస్ వేణు గానం ద్వారా ఆలపించి విద్యార్థులకు సంగీతంపై మెలుకువలు నేర్పించారు. ఇది ఒత్తిడిని తగ్గించడమే కాకుండా డిప్రెషన్ నుండి ఉపశమనం పొందడంలో కూడా సహాయపడుతుందని, మానసిక స్థితిని మెరుగుపరిచి, అలసట తగ్గిస్తుందని పేర్కొన్నారు సంగీతంలో అనేక రకాలు ఉన్న వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు సంగీతాన్ని వినడానికి ఇష్టపడతారని, విద్యార్థులు సంగీతం పట్ల అభిరుచిని ఏర్పరచుకొని మెరుగైన ఫలితాలు పొందాలని కోరారు. అధ్యాపకులు శ్యామ్ రావు, నరసింహారెడ్డి, శివ కుమార్, తో పాటు విద్యార్థులున్నారు.

# ఘనంగా రేణుకా మాతా అభిషేకం

**ప్రజాపక్షం/కొల్చారం:** ఆదిశక్తి పరాశక్తి రేణుకా ఎల్లమ్మను దర్శించుకుంటే అన్ని శుభాలే కలుగుతాయని కాముగారి శ్రీకాంత్ గౌడ్ శ్రీజ (శిరీష) కుటుంబ సభ్యులు అన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ 5వ వార్షికోత్సవము ఆనంతరం 27వ మంగళవారం మంగళపర్తి గ్రామానికి చెందిన శ్రీకాంత్ గౌడ్ శ్రీజ (శిరీష) కుటుంబ సభ్యులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక, అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా ఆలయ అర్చకులు బస్వరాజ్ శర్మ మంత్రో చ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, కిరణ్ గౌడ్, భరత్ గౌడ్, శరత్, సురేష్ గౌడ్, సత్యనారాయణ, నర్సిములు గౌడ్,శేఖర్ గౌడ్, సుధాకర్ గౌడ్, నారాయణ గౌడ్, రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

# ట్రాక్టర్ బోల్తా వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/రామాయంపేట:** ట్రాక్టర్ బోల్తాపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం రామాయంపేట మున్సిపాలిటి పరిదిలోని కోమటిపల్లి శివారులో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం కోమటిపల్లి గ్రామానికి చెందిన పల్లెపు రాజు (34) తన బార్యతో కలిసి కంకర తేవడానికి ట్రాక్టర్‌తో ఎక్కలదేవి బండకు వెళ్లి తిరుగు ప్రయాణంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడింది. ఈప్రమాదంలో పల్లెపు రాజు అక్కడికి అక్కడే మృతి చెందాడు. మృతుని బార్య భవాని ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ బాల్‌రాజ్ తెలిపారు.

# మహిళా సాధికారతతో... పేదల ఆర్థికాభివృద్ధి సాధ్యం

## సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

**ప్రజాపక్షం/గజ్వేల్ :** మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తున్నట్లు సిద్ధిపేట జిల్లా కలెక్టర్ హైమావతి పేర్కొన్నారు. మహిళా ఉన్నతి తెలంగాణ ప్రగతిలో భాగంగా గజ్వేల్ ఐఓసిలో మంగళవారం స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీలేని రుణాలు పంపిణీ చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలోని 6 మండలాల 3718 స్వయం సహాయక సంఘాలకు రూ 3 కోట్ల 99 లక్షలు వడ్డీలేని రుణాలు అందజేస్తున్నట్లు స్పష్టం చేశారు. మహిళల్లో ఆనందం చూడడం ప్రభుత్వ లక్ష్యం కాగా, ఇందిరమ్మ చీరలు, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, రేషన్ కార్డులు, వడ్డీలేని రుణాల పంపిణీ వంటి కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని, అలాగే ఆరు గ్యారంటీలు విజయవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. 206125 గృహాలకు రూ 97కోట్ల 97



లక్షలు మాఫీ చేసినట్లు స్పష్టం చేశారు. రైతు భరోసా కింద 320379 రైతుల ఖాతాల్లో రూ.355 కోట్ల 68 లక్షలు జమ చేయగా, ఉచిత బస్సు సౌకర్యం పథకం కింద 7కోట్ల 20 లక్షల మంది మహిళలు ప్రయాణించడంతో రూ.2240 కోట్ల 87 లక్షలు ప్రభుత్వం భరించినట్లు చెప్పారు. ( పేదలు అభ్యున్నతి సాధించాలని ఆకాంక్షించారు. ఆర్డీవో చంద్రకళ, మార్కెట్ కమిటీ చైర్మన్లు శ్రీనివాసరెడ్డి, విజయ మోహన్, అడిషనల్ డిఆర్డిఓ సుధీర్, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన:ఏఓ

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని నందగోకులం, నస్కల్ గ్రామ లలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించడం జరిగింది. వరి ధాన్యంలో నాణ్యతా ప్రమాణాలను పాటించి నాణ్యమైన ధరను పొందాలని ఏవో రైతులకు సూచించడు జరిగింది. అలాగే ఐకెపి మరియు పాక్స్ స్టాఫ్ కు త్వరితగతిన కొనుగోలు చేయడానికి తగిన చర్యలను చేపట్టాలని నిర్వాహకులకు సూచించడం జరిగింది. ఏఈఓ శ్రీలత, కొనుగోలు సెంటర్ రైతులు నిర్వాహకులు అరుణ్, కుమార్, రైతులు పాల్గొన్నారు.

# జనగామలో మూడు విడుతల్లో పంచాయతీ ఎన్నికలు

**ప్రజాపక్షం/జనగామ:** గ్రామ పంచాయితి ఎన్నికల నగారా మోగింది. ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. డిసెంబర్ 11, 14, 17వ తేదీలలో ఎన్నికలు జరగనున్నాయి. జనగామ జిల్లాలో 220 గ్రామ పంచాయితీలు, 2534 వార్డులకు ఎన్నికలు జరుగనుండగా మొదటి, రెండవ, మూడవ దశలలో జరిగే ప్రాంతాల ఎన్నికల షెడ్యూల్‌ను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ విడుదల చేశారు. మొదటి విడుత అనగా డిసెంబర్ 11న చిల్పూర్17, స్టేషన్‌ఘనపూర్ 15, రఘునాథపల్లి 36, జఫర్గడ్ 21, లింగాలఘనపురం 21 మొత్తం 110 పంచాయితీలు, 1024 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి.

# మహిళల ఆర్థిక అభివృద్ధే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మహిళలు అన్ని రంగాలలో ఆర్థిక అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరా మహిళ శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వనిత టీ స్టాల్‌ను ప్రారంభించారు. అదేవిధంగా మహిళలకు వడ్డీలేని రుణాలను పంపిణి చేసి ఇందిర మహిళ శక్తి ఆద్వర్యంలో చీరలు పంపిణి చేశారు. మహిళల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మహిళలందరు సీఎంకు అండగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు. డీఆర్డీఏ పీడీ వసంత, ఏపీడీ నూరుద్దీన్, డీపీఎం రేవతి, పాలకుర్తి, కొడకండ్ల మార్కెట్ కమిటి చైర్‌పర్సన్‌లు మంజుల భాస్కర్, అండాలు శ్రీరాములు, తహశిల్దార్ సరస్వతి, ఎంపీడీవో వేదవతి, ఏపీఎం చంద్రశేఖర్, పాల్గొన్నారు.

# చిరుధాన్యాల ప్రాముఖ్యత పై అవగాహన

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం రోజున ఆహార పండగను ఘనంగా నిర్వహించారు. మన తెలంగాణ రాష్ట్రంలో ఆయా ప్రాంతాలలో పండిస్తున్న చిరుధాన్యాలను బెబ్బర్లు మినుములు, పెసర్లు, కందులు లాంటి చిరుధాన్యాలతో ఆహార పదార్థాలు తయారు చేసి వాటి ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఉపాధ్యాయులు విద్యార్థులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**ప్రజాపక్షం/హనుమకొండ:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా దర్గా కాజీపేట జాగీరు ప్రభుత్వ ప్రాథమిక ఇంగ్లీష్ మీడియం పాఠశాలలతో పాటు అయోధ్య పురంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కాజీపేట జాగీర్ ప్రాథమిక పాఠశాలలో మూడు, నాలుగో తరగతులను కలెక్టర్ సందర్శించారు. నాలుగో తరగతిలో ఉపాధ్యాయురాలు ఆంగ్లంలో పాఠ్యాంశం చెబుతుండగా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులతో పాఠ్యాంశాన్ని చదివించారు. తెలుగు ఆంగ్ల మాధ్యమ పాఠ్యపుస్తకాల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం మూడో తరగతిని కలెక్టర్ సందర్శించి గణిత సబ్జెక్టును బోధిస్తుండగా కలెక్టర్ విద్యార్థులను గణితానికి సంబంధించిన ప్రశ్నలను వేయగా విద్యార్థులు సమాధానం ఇచ్చారు. ఉపాధ్యాయురాలు బ్లాక్ బోర్డుపై కూడికలు, తీసివేతల లెక్కలను రాయగా విద్యార్థులు సమాధానాలను రాశారు. ఆంగ్లంలో పఠనం చేసిన విద్యార్థులను, లెక్కలను రాసిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. పాఠశాలలో తరగతులను కలెక్టర్ పరిశీలించి ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారని, అందరికీ పాఠ్యపుస్తకాలు ఇచ్చారా అని ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు రిజిస్టర్ను తనిఖీ చేశారు. వంట గదిలోని సరుకులను పరిశీలించి, విద్యార్థులకు వండిన భోజన పదార్థాలను పరిశీలించారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

**ప్రజాపక్షం/మనోహరాబాద్:** మనోహరాబాద్ మండల్ గౌతొజీగూడ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల,అంగన్వాడి విద్యార్థులకు నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం గౌతోజిగూడ మాజీ ఉప సర్పంచ్, జిల్లా ఉప సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు పంచమి రేణు కుమార్ తన సొంత నిధులతో స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. చంద్ర గౌడ్, శివంపేట మాజీ ఎంపీపీ హరికృష్ణ, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రమణగౌడ్, మాజీ సర్పంచ్లు పూల అర్జున్, మాధవరెడ్డి, ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనుబాబు, ఉపాధ్యాయుడు గురివి నాయుడు, పంచాయతీ సెక్రెటరీ నవీన్, అంగన్వాడీ టీచర్లు కవిత, గ్రామ కమిటీ అధ్యక్షుడు స్వామి, నాయకులు నాగరాజు, నర్సయ్య పాల్గొన్నారు.

